జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 350 | హైదరాబాద్, అక్టోబరు 11 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ధనబలానికి, ప్రజా బలానికి మధ్యనే పోటీ

## మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. మునుగోడు ఉప ఎన్నిక.. అక్రమ కాంట్రాక్టులతో రాజగోపాల్ రెడ్డి సంపాదించిన ధన బలానికి, స్థానిక ప్రజా బలానికి మధ్య జరుగుతున్న పోటీ అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంట్రాక్టుల కోసమే మునుగోడు నియోజకవర్గాన్ని రాజగోపాల్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని నిప్పులు చెరిగారు. రాజగోపాల్ రెడ్డి ఒక అట్టర్ ప్లావ్ ఎమ్మెల్యే అని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి హామీలు, ప్రలోభాలతో ప్రజలను మోసం చేసేందుకు రాజగోపాల్ రెడ్డి సిద్ధమయ్యాడని మండిపడ్డారు. బీజేపీకి, రాజగోపాల్ రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు మునుగోడు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. కేవలం రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం వచ్చిన ఎన్నిక ఇది అని తెలిపారు. కేవలం ఒక వ్యక్తి ధన దాహం వలన వచ్చిన ఎన్నిక అని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని టీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

ఫక్తు రాజకీయ వ్యాపారి రాజగోపాల్ రెడ్డి..

ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మునుగోడు నియోజకవర్గాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్న కేటీఆర్, ఆయన ఒక అట్టర్ ప్లాఫ్ ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజల కష్ట సుఖాలను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం తన కాంట్రాక్టుల గురించి మాత్రమే ఆలోచించే ఫక్తు రాజకీయ వ్యాపారి రాజగోపాల్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. (మిగతా 2లో..)

# ములాయంసింగ్ కన్నుమూత..



ఉత్తరప్రదేశ్ :మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ సోమవార) తెల్లవారుజామున మరణించారు. అంతకుముందు ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యం క్షీణించడంతో గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో ఐసియుకి తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ ట్విటర్ హ్యాండిల్‌లో పంచుకున్న సంక్షిప్త ప్రకటనలో అఖిలేష్ యాదవ్ "నా గౌరవనీయమైన తండ్రి,అందరి నాయకుడు ఇక లేరు"అని పేర్కొన్నారు..82 ఏళ్ల సమాజ్‌వాదీ పార్టీ పితామహుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నాడు. మేదాంత ఆసుపత్రిలో అంతర్గత వైద్య నిపుణుడి పర్యవేక్షణలో ఉన్నారు. సింగ్ యూరినరీ ఇన్ఫెక్షన్‌తో కూడా బాధపడుతున్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అక్టోబరు 2న ఆయన ఆరోగ్యం విషమించడంతో ఐసీయూకి తరలించారు. ములాయం కుమారుడు, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తన భార్య డింపుల్‌తో కలిసి గురుగ్రామ్ ఆసుపత్రికి చేరుకున్నారు. నిన్న మేదాంత హాస్పిటల్ వెటరన్ లీడర్ల పరిస్థితి చాలా విషమంగా ఉందని.. అతను లైఫ్? సపోర్ట్?మీద ఉన్నాడని హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ఇక.. సోమవారం ఉదయం 8:15 గంటల ప్రాంతంలో ములాయం సింగ్ యాదవ్ తుది శ్వాస విడిచినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

**నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు**

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ ములాయంసింగ్ యాదవ్ అంత్యక్రియలను అక్టోబర్ 11న ఆయన స్వగ్రామం సాయ్‌ఫాయ్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రి నుంచి ములాయం భౌతిక కాయాన్ని తన పూర్వీకుల గ్రామమైన సాయ్‌ఫాయ్‌కు తరలించారు. కాగా, ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ములాయం మృతిపట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.



## ములాయం అంత్యక్రియలకు కేసీఆర్

అమరావతి: సీఎం కేసీఆర్ నేడు ఉత్తర ప్రదేశ్ కు వెళ్లనున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరుకానున్నా రు. ములాయం పార్థివ దేహానికి కేసీఆర్ నివాళులు అర్పించనున్నా రు. ఈ విషయాన్ని సీఎంవో కార్యా లయం వెల్లడించింది. అనారోగ్య సమస్యలతో ఇవాళ ఉదయం క న్నుమూసిన ములాయం సింగ్ అంత్యక్రియలను అక్టోబర్ 11న ఆయన స్వగ్రామం సాయ్ ఫాయ్‌లో అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. (మిగతా 2లో..)

## తెలంగాణకు రూ. 700 కోట్ల ..

# భారీ పెట్టుబడి



హైదరాబాద్ : పారిశ్రామిక రంగంలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వచ్చింది. ఇండియన్ ఇమ్యునలాజికల్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ. 700 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు ప్రకటించింది. హైదబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో కొత్తగా జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీని నెలకొల్పనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఈ కంపెనీ అందుబాటులోకి వస్తే 750 మందికి ఉపాధి లభించనుంది. ప్రజారోగ్యంతో పాటు జంతువుల ఆరోగ్యం విషయంలో కూడా ప్రపంచ ఆరోగ్య రంగానికి హైదరాబాద్ సహకారం అందిస్తుందన్నారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు సంతోషిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## పేద విద్యార్థుల కోసం

# ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ ప్రారంభించిన మోడీ



గుజరాత్ : భరూచ్ లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. గుజరాత్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 8 వేల కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. అహ్మదాబాద్ లో పేద విద్యార్థుల కోసం ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ ను ఆయన ప్రారంభించారు. ఇక రేపు జంబూసర్ లో బల్క్ డ్రగ్ పార్క్ తో పాటు, డీప్ సీ పైప్ లైన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఆనంద్ జిల్లాలోని వల్లభ్ విద్యానగర్ లో జరిగే బహిరంగ ర్యాలీలో మోడీ పాల్గొననున్నారు. సాయంత్రం జామ్ నగర్ లో ఒక వెయ్యి 460 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు.

# కేసీఆర్ దత్తత గ్రామంలో ఎటువంటి అభివృద్ధి లేదు: రేవంత్ రెడ్డి




నల్గొండ :సీఎం కేసీఆర్ దత్తత గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఇంచార్జ్?గా ఉన్న లెంకలపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొన్నారు. లెంకలపల్లి బస్టాండ్?లో కేసీఆర్ తట్టెడు మట్టి కూడా పోయలేదని మండిపడ్డారు. ఒక్కసారి గెలిచినవాళ్లు కోట్లు సంపాదిస్తే.. ఐదుసార్లు గెలిచిన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఏమి సంపాదించుకోలేదన్నారు. మోడీ, కేసీఆర్?కు ప్రజలు గుణపాఠం చెప్పాలని రేవంత్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ లో జరిగిన అభివృద్ధే తప్ప... టీఆర్ఎస్, బీజేపీ మునుగోడు అభివృద్ధికి చేసిందేమి లేదని విమర్శించారు. ఒక్కసారి పాల్వాయి స్రవంతికి అవకాశం ఇవ్వాలని కోరారు. మహిళలకు ప్రాధాన్యం ఇచ్చింది కాంగ్రెస్ ఒక్కటేనని చెప్పారు.

## ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీఈవో వికాస్ రాజ్



హైదరాబాద్: మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ హెచ్చరించారు. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించిన ఏర్పాట్లు, (మిగతా 2లో..)

## మునుగోడులో 16 నామినేషన్లు దాఖలు




నల్గొండ :మునుగోడు ఉపఎన్నికలో భాగంగా సోమవారం 16 నామినేషన్లు దాఖలయ్యాయి. 11 మంది అభ్యర్థులు 16 నామినేషన్ సెట్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు మొత్తం 17 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.

# మోదీ జీ..! ఇదేం దుర్నీతి..

## ఒక్క గుజరాత్‌కే రూ. 80 వేల కోట్లా..?




హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీపై రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. ఆరు నెలల కాలంలో సుమారు రూ. 80,000 కోట్ల దేశ సంపదను ఒక్క గుజరాత్ రాష్ట్రానికే తరలించారని, మోదీ విధానాలు కోపరేటివ్ ఫెడరలిజం స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని వినోద్ కుమార్ మండిపడ్డారు. భారతదేశం అంటే ఒక్క గుజరాత్ రాష్ట్రమే అన్న విధంగా ప్రధాని వ్యహరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు వంటిదని పేర్కొన్నారు. ఇదే నా.. మీ కోపరేటివ్ ఫెడరలిజం నీతి..? అని వినోద్ కుమార్ ప్రశ్నించారు.

దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే.. కేవలం ఒక్క గుజరాత్ రాష్ట్రానికే వేలాది కోట్ల రూపాయలు తరలించడం ఎంత వరకు సమంజసం అని వినోద్ కుమార్ ప్రధాని మోదీని సూటిగా ప్రశ్నించారు. వచ్చే డిసెంబర్ నెలలో గుజరాత్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో దేశ సంపదను ఒక్క గుజరాత్ రాష్ట్రానికే తరలించడం ఎంత వరకు సబబు అని వినోద్ కుమార్ అడిగారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు నిధులు మంజూరు చేసే విషయం గురించి ప్రధాని మోదీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్ష పార్టీల పాలనలోని రాష్ట్రాలను పూర్తిగా విస్మరిస్తోందని, అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని వినోద్ కుమార్ దుయ్యబట్టారు.

స్వశక్తితో తెలంగాణ ముందుకు దూసుకెళ్తోంది..

కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోయినప్పటికీ.. నరేంద్ర మోదీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇవ్వకపోయినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో స్వశక్తితో (మిగతా 2లో..)



## టిఆర్ఎస్ తోనే పంచాయతీల అభివృద్ధి

**మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్**



జన్నారం, అక్టోబర్ 10, ప్రజాపాలన: టిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలను అభివృద్ధి చేయుటలో ముందుందని మండల సర్పంచుల అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జాడి గంగాధర్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ ప్రజలు సకాలంలో పంచాయతీ పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేసిందని ఆయన అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కార్యదర్శి ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే: బిజెపి జిల్లా అధ్యక్షులు గేల్లా సత్యనారాయణ

**బిజెపికి గ్రామాల్లో, పట్టణాలలో అత్యంత ఆదరణ వస్తుంది**



బోనకల్, అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సోమవారం నాడు బిజెపి మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజు,ఎస్ టి ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్ వీరుగౌడ్, వైరా నియోజకవర్గ నాయకులు బీపీ నాయక్, దిద్దుకూరి కార్తీక్ లు పాల్గొన్నారు. బూత్ స్థాయి కమిటీలను బలపరచడం కోసం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ కమిటీ ఇన్చార్జిలను, బూత్ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో గెలిచేది కచ్చితంగా భారతీయ జనతా పార్టీయే అని, భారతీయ జనతా పార్టీకి గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ అత్యంత ఆదరణ వస్తుందని నాయకులందరూ అలసత్వం లేకుండా సంస్థాగత బూత్ కమిటీలను బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల బూత్ కమిటీల చైర్మన్ గా జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు, కమిటీ సభ్యులుగా తాళ్లూరి సురేష్, జంపాల రవి, మందపల్లి పాపారావు, వజ్రాల మల్లాచారి, సుమన్ బాబు లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కారంగుల మురళీకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు గంగుల నాగేశ్వరరావు, అల్లిక కాశయ్య,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరిది పరశురాముడు, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాం, బోనకల్ మండల నాయకులు ఇటుకల సైదేశ్వర రావు తదితర పార్టీ పెద్దలు సానుభూతిపరులు అభిమానులు పాల్గొన్నారు.

## ములాయం అంత్యక్రియలకు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీకి మూడుసార్లు సీఎంగా, కేంద్రమంత్రిగా జీవితాంతం నిరుపేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ములాయం పని చేశారని కేసీఆర్ కొనియాడారు. ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, స్వాతంత్ర్య సమరయోధులు రాజ్ నారాయణ్ వంటి నేతల స్ఫూర్తితో ములాయం రాజకీయాల్లోకి వచ్చారని సీఎం గుర్తు చేసుకున్నారు. ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మునుగోడులో 16 నామినేషన్లు దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

ఇవాళ బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంగళవారం, కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి శుక్రవారం నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది. ఈ నెల 14 వరకు నామినేషన్లకు అవకాశం ఉంది. 15న నామినేషన్ల పరిశీలన, 17 వరకు నామినేషన్ల విత్?డ్రాకు ఈసీ గడువు ఇచ్చింది. నవంబర్ 3న పోలింగ్ జరగనుండగా.. 6న ఫలితం తేలనుంది. మునుగోడు బరిలో పలు పార్టీలున్నా.. టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. ఇప్పటికే అన్ని పార్టీలు ప్రచారాన్ని స్పీడప్ చేశాయి.

## మోదీ జీ..! ఇదేం దుర్నీతి..

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు దూసుకెళ్తుందని వినోద్ కుమార్ తెలిపారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోయినా.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా.. ఇతరత్రా సహకారం అందించకున్నా.. స్వశక్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకెళుతున్నదని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయుల ఉద్యమ నేత నాగటి నారాయణ మృతి

**చదువుకోమని ప్రోత్సహించేవారు లేక అష్ట కష్టాలు పడ్డ నారాయణ**



బోనకల్, అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన 3 దశాబ్దాల పాటు యుటీఎఫ్ నాయకుడిగా ఉన్న నాగటి నారాయణ అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో సోమవారం మృతి చెందారు.నాగటి నారాయణ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టాడు. పెద్ద బీరువెల్లి గ్రామంలో ఆనాడు దళితవాడ నుండి బడికి వెళ్ళేది నారాయణ ఒక్కడే. నారాయణకు సామాజిక, ఆర్థిక అంతరాలు ఎన్నో అడ్డుగోడలుగా ఉంటాయి. చదువుకొమ్మని ప్రోత్సహించే వాళ్ళు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారు. గ్రామ ప్రజలు కమ్యూనిస్టు పార్టీ ప్రభావంలో ఉండటంతో ఆయనతో దయతో ఉండేవారు. యువకునిగా ఉన్నప్పుడు ఒక నాటకంలో నారాయణ హీరోగా నటించారు. అది పెద్ద హిట్ అయింది. అందరూ మెచ్చుకున్నారు. దళితవాడలో చైతన్యానికి ఆ సంఘటన నాంది పలికింది. నారాయణ కు అతి చిన్న వయసులోనే వివాహం జరిగింది. బ్రతుకు తెరువు కోసం ఆమె కూలికెళ్తూ భర్తను టిటిసి చేయించింది. 1980లో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నారాయణకు ఉద్యోగం వచ్చింది. నారాయణకు అనుభవించిన పేదరికం కలిసివేసింది. అక్కడ పరిస్థితులు చూసి నారాయణ తిరగబడ్డాడు. దీంతో గుండాల మండలం అనంతోగు దండకారణ్యంనకు బదిలీ చేయించాడు. ఆనాడు డిటిడబ్ల్యూఓగా ఉన్న ఖదీర్ ఐటిడిఏను జాగీరుగా తాను నవాబుగా హెడ్ మాస్టర్లను పాలెగాళ్ళు గా టీచర్లను దద్దమ్మలు గా పిల్లలను బానిసలుగా చూసేవాడు. ఎదురు తిరిగిన వాళ్లను బదిలీలు చేస్తూ లొంగ దీసుకునేవాడు. నారాయణ ఆనాడు భద్రాచలం మార్క్సిస్టు పార్టీ అగ్ర నాయకులుగా ఉన్న బండారు చందర్రావు, బత్తుల భీష్మారావు ను కలిసి విషయం చెప్పాడు. వాళ్ళిచ్చిన వార్నింగ్ తో ఖదీర్ నారాయణ బదిలీని రద్దు చేశాడు. ఆనాడు అదొక పెద్ద సంచలనాన్ని సృష్టించింది. అందరూ నారాయణను హీరోలా చూశారు. అప్పటికే ఖదీర్ నిరంకుశత్వాన్ని ఎదిరిస్తున్న సయ్యద్ జియావుద్దీన్, జి మాధవరావు, గోపిచంద్ మరి కొందరితో నారాయణకు పరిచయం ఏర్పడింది. అందరు కలిసి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ ఉద్యమానికి పదును పెట్టారు.ఆనాడు ఐటిడిఏ ఆఫీస్ పాల్వంచ లో ఉండేది. డి టి డబ్ల్యూ ఓ తనకు నచ్చిన వారికి పదోన్నతులు ఇవ్వడం, బదిలీలు చేస్తుండటంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో 1981లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులను కదిలించి ధర్నా చేశారు. అధికారుల ఇష్టారాజ్యం చెల్లదనీ హెచ్చరించారు. ఐటిడిఏ చరిత్రలో ఆ పోరాటం ఒక మైలురాయిగా నిలిచి పోయింది. ఆ తర్వాత గిరిజన సంక్షేమ పాఠశాలలకు పోస్టు ఇవ్వాలని చేసిన పోరాటాల ఫలితంగా 1989లో ఓబీబీ స్కీం లో 500 టీచర్ పోస్టులు మంజూరయ్యాయి. స్థానిక గిరిజన యువతను ఉపాధ్యాయులు గా నియమించాలని చేసిన పోరాటం వల్ల జీవివీకే ఉపాధ్యాయులు వచ్చారు. వారికి శిక్షణ ఇవ్వాలని, అందుకోసం ఉట్నూరు, అరకు లోయలో సబ్ సైట్స్ పెట్టించారు. గిరిజన ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇప్పించడంలో, నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో విజయం సాధించారు. గిరిజన, గిరిజనేతరులు యుటిఎఫ్ సంఘంలో సభ్యులుగా చేరారు.రాశిలో, వాసిలో సంఘం బలం, ప్రతిష్ట పెరిగిపోయింది. ఖమ్మం జిల్లాలో వస్తున్న మార్పులను చూసి ఇతర 9 ఏజెన్సీ జిల్లాలు ప్రేరణ పొందేవి. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులను ఐక్య పరచడం కోసం రంపచోడవరంలో, భద్రాచలంలో రెండుసార్లు నిర్వహించిన రాష్ట్ర సదస్సులకు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ సదస్సుల్లో జరిగిన చర్చలు నిర్వహణ స్ఫూర్తితో వందలాది మంది ఉపాధ్యాయులు కార్యకర్తలుగా రాణించారు. ఆ ఉద్యమాల ఫలితంగా నారాయణకు గొప్ప గౌరవం, సముచిత స్థానం లభించింది. ఆ తర్వాత ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా నారాయణ బాధ్యతలు నిర్వహించాడు. తర్వాత దాచూరి రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి వారసునిగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించడానికి సిద్ధాంతం ఆచరణ మేళవించి పనిచేసే ప్రతిభ, సామర్థ్యాలను నారాయణ లో గుర్తించి అత్యున్నత స్థానంలో ఉంచింది యుటిఎఫ్ సంఘం. ఒక దశలో అంతటి బాధ్యతలు నేను నిర్వహించగలనా అనే జంకు ఆయనలో ఉండేది. ఆయనను వెన్నుతట్టి ముందుకు నడిపించింది అమరజీవి విఎల్ నరసింహా రావు. సామాజిక న్యాయం సాధించడం అనేది ఒక యుటిఎఫ్ తోనే సాధ్యమని, అస్తిత్వవాద సంఘాల వల్ల అది జరిగే పని కాదని నిరూపించాడు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నారాయణ ఎంతో ఉత్తేజాన్ని నింపారు.

## ద్రావిడ జన నాయగ మక్కల్ కచ్చి(డి జె ఎం కె) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఎం ఎం మాలిక్ ఖురేషి...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర ద్రావిడ జన నాయగ మక్కల్ కచ్చి(డి జె ఎం కె) అధ్యక్షునిగా ఎం ఎం మాలిక్ ఖురేషి ఎన్నికయ్యారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశం లో డి జె ఎం కె జాతీయ అధ్యక్షుడు సి ఎం దాస్,డాక్టర్ మాలిక్ కు నియామక పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్రం లో నిరుద్యోగం పై, ప్రజా సమస్యలపై డిజే ఎం కె పోరాడుతుందని ప్రజల పక్షాన నిలుస్తుందని ఆయన అన్నారు. మేధావులు, విద్యావంతులు తమ పార్టీకి మద్దత్తు కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి పేద ప్రజలకు సహాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ లు ఒకరినొకరు నిందించుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదని, అమ్మ జయలలిత ఆశీస్సులతో తమ పార్టీ డిజే ఎం కె ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు. ఉచిత విద్య, వైద్యం, సమన్యాయం తమ మేనిఫెస్టో గా ఉండనుందని ఆయన తెలిపారు.119 నియోజకవర్గం లలో 15 రూపాయలకు రెండు పూటల భోజనం, అనాథ లకు షెల్టర్ లను నిర్మిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో భాస్కర్,శ్రీమతి ఉష,ప్రధాన కార్యదర్శి గా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళలో నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గం ప్రమాణస్వీకారం

**రైతులు అందరు మెచ్చే పని చేయాలి,**

**మండలానికో మార్కెట్ కమిటీ తెచ్చిన ఘనత ఎమ్మెల్యే యాదయ్యది, మంత్రి సబిత.**



చేవెళ్ళ అక్టోబర్ 10 (ప్రజాపాలన ): మండల కేంద్రంలోని కె జి ఆర్ గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అధ్యక్షతన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి మండలానికి ఒక మార్కెట్ కమిటీలు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే యాదయ్య దన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పై బీజేపీ నేతలు దండయాత్ర చేస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్న పథకాలు, కేంద్రంలో అమలు చేస్తున్నారా అంటూ ఈ సందర్భంగా వారు బిజెపిని ప్రశ్నించారు. కుల,మతాల మధ్య చిచ్చుకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. మూఢ క్షుద్ర పూజల్లో మునిగిన బండి సంజయ్ కి మతి భ్రమించిందన్నారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ గా బేగరి నర్సింలు ఎన్నికయారు. డైరెక్టర్లు బూర్ల సుమలత, బి మహేష్, టీ వెంకటయ్య, ఎంకమొళ్ళ కృష్ణ, కె తిరుపతిరెడ్డి, జి కరుణాకర్ రెడ్డి, ముధవార్ కృష్ణ నాయక్, ఎండి ఫయాజుదిన్, ఎస్ శ్రీనివాస్ గౌడ్, ఆర్ వెంకటేష్, కే సతీష్ కుమార్, ఎం చంద్రశేఖర్ రెడ్డి, ఎడి రమాదేవి, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి, డి సి యం ఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు పెద్దలు ప్రభాకర్, భర్కల బలరాం రెడ్డి, పామిడి సర్పంచి మల్లారెడ్డి, దేవరపల్లి సర్పంచ్ నరహరి రెడ్డి, మురుమళ్ళ సర్పంచి స్వర్ణలత దర్శన్, వైస్ ఎంపీపీ కర్ర శివప్రసాద్, టిఆర్ఎస్వి నాయకులు నరేందర్ గౌడ్, పౌరసరఫరాల డైరెక్టర్ రవీందర్, సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీఈవో వికాస్ రాజ్

నామినేషన్ ప్రక్రియ తదితర విషయాల గురించి సీఈవో వికాస్ రాజు మీడియాతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి ఈ నెల 14 నామినేషన్లకు తుది గడువు విధించామని, వచ్చే నెల 3న ఎన్నిక జరగనుందని, 6న ఫలితాలు వెలువడుతాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. మునుగోడు నియోజవర్గంలో ఇప్పటి వరకు 2 లక్షల 34 వేల మంది ఓటర్లు ఉన్నారని, ఈ సంఖ్య ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని తెలిపారు. ఎలక్షన్ కోసం మొత్తం 294 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని.. సిబ్బంది, ఈవీఎంలు ఈ నెల 12 వరకు మునుగోడుకు చేరుకుంటాయని స్పష్టం చేశారు.

2 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

ఈ ఎన్నిక కోసం మొత్తం 2 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఏడు మండలాల్లో కొన్ని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని, అక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్నిక సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటి వరకు 40 లిక్కర్ షాపులను సీజ్ చేశామని వెల్లడించారు. మునుగోడులో పెద్ద ఎత్తున డబ్బు, మద్యం సరఫరా జరుగుతున్నట్లు తమ దృష్టికి రాలేదని, ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇక ఈ ఎన్నిక కోసం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నుంచి పరిశీలకులు వస్తారని, నియోజకవర్గంలోని పరిస్థితులపై వారు మానిటరింగ్ చేస్తారని వికాస్ రాజ్ చెప్పారు.

## రాజగోపాల్ రెడ్డి ధనబలానికి, మునుగోడు ప్రజా బలానికి మధ్యనే పోటీ

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ సమస్యలను వదిలేసి అసెంబ్లీలో కాంట్రాక్టర్ల బిల్లుల కోసం మాట్లాడిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు కోసమే రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని కేటీఆర్ విమర్శించారు.

కమిషన్ పైసలతో బైక్‌లు, కార్లు పంపిణీ..

రాజగోపాల్ రెడ్డి ధన దాహంతోనే ఈ ఉప ఎన్నిక మునుగోడు ప్రజల మీద బలవంతంగా రుద్దబడిందన్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం అనేక హామీలు ఇచ్చి వాటిలో ఏ ఒక్కదాన్ని నెరవేర్చకుండా చేతులెత్తేసిన రాజగోపాల్ రెడ్డి, ఈ ఉప ఎన్నిక సందర్భంగా మరోసారి ప్రజలను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. బీజేపీ ఇచ్చిన వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు కమిషన్ పైసలతో బైకులు, కార్లుతో పాటు ఇతర విలువైన వస్తువులను ఓటర్లకు రాజగోపాల్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇంకో సంవత్సరం పాటు పదవీ కాలం ఉన్నా, ఉప ఎన్నిక స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నిక తెచ్చారని, అయితే చైతన్యవంతులైన మునుగోడు ఓటర్లు బీజేపీకి, రాజగోపాల్ రెడ్డికి ఈ ఉప ఎన్నికలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ చెప్పారు. ఒకవైపు బీజేపీ రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టు వ్యవహారాన్ని, ఆయన విఫలమైన విధానాన్ని ప్రజలకు వివరిస్తూనే టీఆర్ఎస్ పార్టీ గత ఎనిమిది సంవత్సరాలు రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి చేసిన కార్యక్రమాలను వివరించాలని ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు.

## లిక్కర్ స్కాంలో అభిషేక్ రావు అరెస్ట్..




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా లిక్కర్ స్కాం ప్రకంపనలు సృష్టిస్తోంది. హైదరాబాద్‌కు చెందిన బోయినపల్లి అభిషేక్ రావుని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. అతనిని ఢిల్లీకి తరలించనున్నట్లు సమాచారం. లిక్కర్ స్కాంలో విజయ్ నాయర్ తర్వాత అభిషేక్ అరెస్ట్ కావడం సంచలనంగా మారింది. అభిషేక్ రావుకి 9 కంపెనీలతో సంబంధం వుంది. కేంద్ర కార్పోరేట్ వ్యవహారాల శాఖ సమాచారం ప్రకారం తొమ్మిది కంపెనీల్లో అభిషేక్ రావు వాటాలు కలిగి వున్నారని అధికారులు తెలిపారు. ఆ 9 కంపెనీల్లో వివిధ రకాల వ్యాపారాలు వున్నాయి. రియల్ ఎస్టేట్, మైనింగ్ క్వారీయింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, కెమికల్స్ మరియు కెమికల్ ప్రొడక్ట్స్, కంప్యూటర్ రిలేటెడ్ సర్వీసులు వున్నాయి.

## అర్థశాస్త్రంలో ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి

స్టాకహోమ్ : అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని సోమవారం జ్యూరీ ప్రకటించింది. అమెరికాకు చెందిన ముగ్గురు శాస్త్రవేత్తలు బెన్ బెర్నాంకే, డగ్లస్ డైమండ్, ఫిలిప్ డైబ్‌విగ్‌లు నోబెల్ బహుమతి 2022కి ఎంపికైనట్లు తెలిపింది. ఆర్థికవ్యవస్థలో బ్యాంకుల పాత్రపై వారు ఇచ్చిన వివరణను బహుమతికి ఎంపిక చేసినట్లు తెలిపింది. ఆర్థిక వ్యవస్థలో బ్యాంకుల పాత్ర ముఖ్యంగా ఆర్థికసంక్షోభాల సమయంలో, అలాగే ఆర్థిక మార్కెట్లను ఎలా నియంత్రించాలనే దానిపై అవగాహనను మెరుగుపరిచేందుకు దోహదపడిందని జ్యూరీ పేర్కొంది.నోబెల్ బహుమతి గెలుచుకున్న ఆర్థికవేత్తల్లో ఒకరైన బెన్ బెర్నాంకే గతంలో ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా విధులు నిర్వహించారు. ఇటీవల కరోనా మహమ్మారితో ప్రపంచం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభంతో పాటు 2008లో తలెత్తిన ఆర్థిక మాంద్యాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై వివరణనిచ్చినందుకు ఈ త్రయం పురస్కారాన్ని గెలుచుకుంది.ఆర్థిక రంగాన్ని ఎలా కట్టుదిట్టం చేయాలనే అంశంతో పాటు 1930 నాటి మహా సంక్షోభం వంటి ఆర్థిక సంక్షోభాలు తలెత్తినపుడు బ్యాంకింగ్ వ్యవస్థ విఫలం కాకుండా ఎలా చూడాలి అనే అంశాలను వారు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు, ఆర్థిక నియంత్రణ సంస్థలు వీరు పరిశోధనల నుండి తీసుకున్న చర్యల ద్వారానే ఇటీవలి రెండు ప్రధాన సంక్షోభాలను ఎదుర్కోగలిగాయని జ్యూరీ అవార్డుల ప్రకటన సమయంలో పేర్కొంది.

## కాంతయ్యకు నివాళులర్పించిన ఎంపీపీ, జడ్పీటీసీ..



తల్లాడ, అక్టోబర్ 10 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చీకటి కాంతయ్య ఇటీవల మృతిచెందారు. ఆయన సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో తెరాస జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, దుగ్గినేని సత్యనారాయణ, కొమ్మినేని శ్రీనివాసరావు, తుమ్మలపల్లి వెంకటయ్య, ఉన్నారు.

## ఘనంగా అజ్మీర శ్యాం నాయక్ జన్మదిన వేడుకలు



ఆసిఫాబాద్ అక్టోబర్ 10: ప్రజా పాలన ప్రతినిధి :టి జి ఓ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర శ్యాం నాయక్ జన్మదిన వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకుడు సిడం అర్జు, సిపిఐ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ, బంజారా సంఘం నాయకులు రవీందర్ , జర్నలిస్టు సంఘాల నాయకులు అబ్దుల్ రెహమాన్, గణపురం మహేష్, వేణుగోపాల్, కృష్ణంరాజు ,బిక్కాజి ,రాజేంద్ర కుమార్ ప్రకాష్ గౌడ్ ,నితీష్ కుమార్ ,రాందాస్ ,సురేష్ చారి ,శ్రీనివాస్ , రాధాకృష్ణ చారితో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇళ్ల, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

**కలెక్టరేట్ ఎదుట నిరసన, అదనపు కలెక్టర్ కు వినతి**



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 10 , ప్రజాపాలన : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపతి సత్తయ్య లు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం " డిమాండ్స్ డే "లో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆ సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు కామెర వెంకట స్వామి లతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మదుసూధన్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయలేదని, దీనివల్ల అనేక మంది పేద జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం జర్నలిస్టులకు ఇస్తున్న బస్ పాస్ లు కూడా పూర్తి స్థాయిలో వర్తించడం లేదని, రైల్వే పాస్, బస్ పాస్ లకు వంద శాతం రాయితీ వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు" జర్నలిస్ట్ బంధు పథకం " ప్రవేశ పెట్టాలని కోరారు. రద్దు చేసిన రైల్వే పాసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రభుత్వం వ్యాపార ప్రకటనల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు , స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.

## సాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించరా?: కాంగ్రెస్ నాయకుల డిమాండ్



బెల్లంపల్లి అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ వీరవనిత, తొలి దశ తెలంగాణ ఉద్యమకారిణి, చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పాడైపోతున్న పట్టించుకునే నాధుడే లేడని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు మేకల శ్రీనివాస్, దాసరి ప్రతాప్, రామగిరి శ్రీనివాస్, మెరుగు రామకృష్ణ యాదవ్,లు ఒక ప్రకటనలో పట్టణంలోని అధికార పార్టీ నాయకులను ప్రశ్నించారు. బెల్లంపల్లి ఏఎంసి గ్రౌండ్ పార్క్ లో సాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టింప చేయడానికి తయారు చేసి అక్కడే వదిలిపెట్టారని, పట్టణ పాలకులు,నాయకులు దేశ, రాష్ట , వజ్రోత్సవ సంబరాలు విగ్రహం ముందే జరుపుకున్నారు కానీ, ఎవరూ పట్టించుకోవడంలేదని, విగ్రహం పూర్తిగా పాడై పోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు సరైన స్థలంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టింపజేయాలని వారు డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు గణపురం మహేష్**

**కలెక్టరేట్ ఎదుట నిరసన, కలెక్టర్ కు వినతి**

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) మద్దతు**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 10 (ప్రజాపాలన, ప్రతినిధి) : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యూజెఎఫ్) జిల్లా అధ్యక్షుడు గణపురం మహేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం " డిమాండ్స్ డే "లో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు సురేందర్ రావ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ లతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయలేదని, దీనివల్ల అనేక మంది పేద జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం జర్నలిస్టులకు ఇస్తున్న బస్ కూడా పూర్తి స్థాయిలో వర్తించడం లేదని, రైల్వే పాక్, బస్ పాక్, వంద శాతం రాయితీ వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు" జర్నలిస్ట్ బంధు పథకం " ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. రద్దు చేసిన రైల్వే పాటలు కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రభుత్వం వ్యాపార ప్రకటనల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ డిమాడ్స్ డే నిరసనకు "(టీయూడబ్ల్యూజే(ఐజేయూ)" సంఘం నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నీలి నితీష్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, ట్రెజరర్ కృష్ణ మోహన్ గౌడ్, శ్రీనివాస్, రాజేశ్వర్, శ్రీధర్, జానకిరామ్, ఆడప సతీష్, బిక్కాజీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిలు

**కుంగిన దెందుకూరు బ్రిడ్జిసైడ్ వాళ్ళు విరిగిన మీనవోలు బ్రిడ్జి గుంతల మయంగా బోనకల్ బ్రిడ్జి**



మధిర అక్టోబర్ ( ప్రజా పాలన ప్రతినిధి) మధిర నియోజకవర్గ పరిధిలోని ఉన్న అనేక బ్రిడ్జీలు ప్రమాదకరంగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన బ్రిడ్జి లకు నేటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో కొన్ని బ్రిడ్జిపై గుంతలు ఏర్పడగా మరికొన్ని బ్రిడ్జిల రక్షణ గోడలు విరిగిపోయాయి. ఈ బ్రిడ్జి పై వాహనచోదకులు రాకపోకలు కొనసాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కొక్కసారి బ్రిడ్జిపై ఉన్న గుంతల్లో పడి మృత్యువాత గురైన సంఘటన కూడా అనేకం ఉన్నాయి. మధిర పట్టణంలోని కూతవేటు దూరంలో వైరా నదిపై రాయపట్నం బ్రిడ్జి నిర్మించారు. అదేవిధంగా బోనకల్ మండలంలో వైరా నదిపై నిర్మించిన కలకోట బ్రిడ్జితో పాటు బోనకల్ రైల్వే బ్రిడ్జి ఎర్రుపాలెం మండలం కట్టలేరు పై మీనవోలు వద్ద నిర్మించిన బ్రిడ్జి మధిర మండలం దెందుకూరు వద్ద నిర్మించిన ఆర్ఓబి బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరాయి. అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జికి ఇప్పటివరకు ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో బ్రిడ్జిపై స్లాబ్ లేచిపోయి ఇనుప చువ్వలు బయటపడ్డాయి. రాత్రి వేళలో ద్విచక్ర వాహన చోదకులు ఇనుప చువ్వలు తగిలి ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టాలని అనేకసార్లు ఆర్ అండ్ బి అధికారులు దృష్టికి పట్టణ ప్రజలు, రాజకీయ పార్టీ నేతలు తీసుకెళ్లినా అధికారుల్లో చలనం లేదు. మధిర మండలంలోని దెందుకూరు ఆర్ఓబిపై కూడా భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ప్లాట్ ఫారం సైతం కృంగిపోయింది. అంతేకాకుండా బ్రిడ్జికి ఇరుపక్కలు ఏర్పాటు చేసిన రక్షణ గోడలు సైతం విరిగిపోయాయి. బ్రిడ్జిపై ఉన్న గుంతల వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. దీంతో గ్రామ ప్రజలు, సర్పంచ్ వెంటనే చొరవ తీసుకుని బ్రిడ్జిపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అదేవిధంగా ఎర్రుపాలెం మండలం మీనవోలు బ్రిడ్జికి ఉన్న ఇరువైపుల నిర్మించిన రక్షణ గోడలు విరిగిపోయాయి. ద్విచక్ర వాహనదారులు ఆదమరిస్తే నదిలో పడిపోవడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. బోనకల్లు రైల్వే ఓవర్ బ్రిడ్జి పై అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. బ్రిడ్జిపై ఉన్న స్లాబ్ లేచిపోవడం బ్రిడ్జి సువ్వలు బయటపడటంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో అని ఆ బ్రిడ్జిపై ప్రయాణం చేసే వాహనదారులు భయంతో ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా కనీసం బ్రిడ్జికి రంగులు వేయలేదు. బ్రిడ్జిపై పారిశుధ్య అస్తవ్యస్తంగా ఉంది. ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ అధికారులు స్పందించి మరింత ప్రాణ నష్టం జరగకముందే బ్రిడ్జిలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో.. వృద్ధుడికి గాయాలు



బోనకల్, అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: ఓ వృద్ధుడు రోడ్డు దాటుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జానకిపురం గ్రామం ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై జానకిపురం గ్రామానికి చెందిన దారెల్లి మార్తయ్య రోడ్డు దాటుతున్న క్రమంలో వైరా నుండి బోనకల్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మార్తయ్యకు తీవ్రగాయాలయ్యాయి.గాయాలైన మార్తయను బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోలీసులు ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి: బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్



బెల్లంపల్లి అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: పోలీసులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ అన్నారు.పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం బెల్లంపల్లి సబ్ డివిజన్ తాండూర్ సర్కిల్ పరిధి లోని కన్నెపల్లి పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్ననలు పొందేలా, క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వ కంగా మాట్లాడాలని, వారు తీసుకొచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో గాని సర్వీస్ కు సంబంధించిన ఏలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనకు తెలపాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి. పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, వెంటనే పెండింగ్ కేసులను పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల నివారణ గురించి నిఘా ఏర్పాటు చేయాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ఆకస్మి కంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. దొంగతనాల నిర్మూలన కై గ్రామాలలో, దుకాణాల్లో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సిఐ కే, జగదీశ్, కన్నెపల్లి ఎస్సై సురేష్ ,భీమిని ఎస్సై వెంకటేష్ , తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్ళపాడు అంగన్వాడి కేంద్రంలో విద్యుత్ ఏర్పాటు



బోనకల్, అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళ పాడు గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రంలో గత 10 సంవత్సరాల నుండి విద్యుత్ లేక పిల్లలు ఇబ్బంది పడటం చూసి అంగన్వాడీ టీచర్ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు కరెంటు ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో కరెంటు ఏర్పాటుచేసిన సర్పంచ్ కు అంగనవాడి టీచర్, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, అంగన్వాడి టీచర్ గౌరమ్మ, మొండితోక లక్ష్మణ్, దాసరి లక్ష్యాద్రి పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
రూపాయి పెట్టుబడి లేకుండా...
భాగస్వాములు అవ్వండి...
భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా, కొన్ని వర్గాలు,కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన, 3 ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలను ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే OC లలోని అభ్యుదయ వాదులు , బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం,మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని ,ప్రజాపాలన తెలుగు దినపత్రిక ను మండలాల వారీగా పెట్టుబడి లేకుండా 60 % - 40% నిష్పత్తిలో పాట్నర్ షిప్ ఇస్తుంది. మీ మీ ప్రాంతం లో 100 లేదా 50 పేపర్లు చొప్పున తీసుకొని పార్ట్నర్‌గా చేరి మీ ప్రాంతంలో పత్రికాధిపతిగా ఆదాయంతో పాటు ఎనలేని గౌరవాన్ని పొందండి.
వివరాలకు ఈ క్రింది నంబర్లలో సంప్రదించండి.
8886022523,9000621111,9948725373

ప్రజాపాలన


సంపాదకీయం

మంగళవారం 11, అక్టోబరు 2022

## రాజకీయ పార్టీల హక్కుల ఉల్లంఘన !

ఎన్నికల నిబంధనావళిలో కొత్త మార్గదర్శకాలు చొప్పించేందుకు ఎన్నికల కమిషన్ తొందరపడడం ఆశ్చర్యాన్ని, మరింత అనుమానాన్ని రేకెత్తిస్తోంది. ఇది, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రత్యక్ష నగదు బదిలీలు, సంక్షేమ చర్యలను లక్ష్యంగా చేసుకోవడమా? అన్ని కేంద్ర పథకాలు నిజమైన సంక్షేమ చర్యలని ప్రధానమంత్రి భావిస్తున్నారు. అదే సమయంలో ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అటువంటి సంక్షేమ పథకాలను మాత్రం ఉచితాలుగా ముద్ర వేస్తున్నారు. ఎన్నికల కమిషన్ తాజాగా తీసుకుంటున్న చర్య ప్రధానమంత్రి అభిప్రాయాలను స్పష్టం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల ప్రణాళికల్లో చేసిన వాగ్దానాల అమల్లోని ఆర్థిక పర్యవసానాల గురించి రాజకీయ పార్టీలు సవివరంగా సమాచారం ఇవ్వాలని భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) భావిస్తోంది. అలాగే, ఈ వాగ్దానాల అమలు ప్రభావం సంబంధిత రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వాల ఆర్థిక స్థితిగతులపై ఎలా వుంటుందో కూడా చెప్పాలని భావిస్తోంది. ఇందుకుగాను ఎన్నికల కమిషన్, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సవరించాలని ప్రతిపాదిస్తోంది. రాజకీయ పార్టీలు తాము చేసిన వాగ్దానాలను వెల్లడించడానికి, వీటి ఆర్థిక అమలు పర్యవసానాలు తెలియచేయడానికి రెండు భాగాలుగా గల ప్రొఫార్మా నింపాలని ప్రతిపాదిస్తోంది. ఎన్నికల కమిషన్ చేసిన ఈ ప్రతిపాదన అత్యంత అసాధారణంగా, విచిత్రంగా వుంది. రాజకీయ పార్టీలు చేసే వాగ్దానాల స్వభావాలు ఎలా వుంటాయో కమిషన్‌కి తెలియదు. కానీ, ఆ వాగ్దానాలను అమలు చేయడం వల్ల తలెత్తే ఆర్థిక పరమైన చిక్కులు, పర్యవసానాలపై ఆరోగ్యకరమైన చర్చను ప్రారంభించేందుకు కొన్ని ప్రామాణికాలను రూపొందించాల్సిన ఆవశ్యకత వుందని, ఇందుకుగాను సమీప భవిష్యత్తులో, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వం నెలకొనాల్సిన పరిస్థితి వుందని, అప్పుడే స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించడానికి వీలవుతుందంటూ ఈ ప్రతిపాదన చేయడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ చెబుతోంది. కానీ ఇటువంటి వివరణతో అంతా జరిగిపోదు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఉచితంగా స్కూలు యూనిఫారాలు ఇవ్వాలని ఏదైనా ఒక రాజకీయ పార్టీ నిర్ణయిస్తే, అటువంటి హామీ యొక్క విలువ లేదా ప్రాముఖ్యతను నిర్ణయించాల్సింది ఆ ఎన్నికల్లో ఓటు వేసే ప్రజలే. ఆ యూనిఫారాలకు ఎంత ఖర్చవు తుంది, వాటికి నిధులను ఎలా సమకూర్చాలో నిర్ణయించాల్సిన బాధ్యత కొత్తగా ఎన్నికై అధికారంలోకి వచ్చే ప్రభుత్వానిది. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ పాత్ర ఎక్కడ వుంది ? తాజా బడ్జెట్ అంచనాలు లేదా సవరించిన అంచనాల ప్రాతిపదికన ఆయా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం ముందుగా భర్తీ చేసే కొంత ఆర్థిక సమాచారం ప్రొఫార్మా రెండో భాగంలో వుంటుందని కమిషన్ పేర్కొంటోంది. ఎన్నికల హామీలను అమలు చేసేందుకు పెరిగిన ఆర్థిక అవసరాల నేపథ్యంలో తాజా బడ్జెట్ అంచనాలు లేదా సవరించిన అంచనాల ప్రస్తావనతో ఈ అంతరాన్ని భర్తీ చేసేందుకు నిధులు ఎలా సమకూరుస్తారో తెలియచేయడం ద్వారా ప్రొఫార్మా కుడి వైపు భాగాన్ని రాజకీయ పార్టీ పూర్తి చేయాల్సి వుంటుంది.ఇటువంటి ప్రక్రియలో సంక్లిష్టమైన ఆర్థిక అకౌంటింగ్ వుంటుంది. అధికారికంగా బడ్జెట్‌ను రూపొందించే అనుభవం కలిగిన ఆర్థిక నిపుణుల బృందం వల్లనే ఇది సాధ్యమవుతుంది. అంతేగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వాగ్దానాల అమలుకోసం అదనపు వనరుల పెంపు ప్రభావాన్ని ఎన్నికల సంఘం అంచనా వేయగోరుతున్నది. వాటి ఆర్థిక సామర్థ్యంపై ప్రభావాన్ని మదింపు వేయాలనే ఈ ఆకాంక్ష ప్రమాదకర ప్రదేశంలోకి ప్రవేశించడమే. మరో విధంగా చెప్పాలంటే సరళీకరణవాదులు చెప్పే ద్రవ్యపర మితవాదం, నిర్వహణ సామర్థ్యం వంటి అభిప్రాయాలను ఆమోదిస్తున్నట్టు కనిపిస్తోంది. జిడిపిలో మూడు శాతం మించి ద్రవ్య లోటు అనుమతించరాదనే ఎఫ్.ఆర్.బి.ఎం చట్టాన్ని సిపిఎం కు సంబంధించినంతవరకూ వ్యతిరేకిస్తూనే వుంది. ఆర్థిక సమర్థత ఏంటనే దానిపై ఇప్పుడు ఎన్నికల సంఘం తీర్పరి పాత్ర వహించబోతోందా ? రాజకీయ పార్టీలు చేసే ఎన్నికల వాగ్దానాల ఆర్థిక పర్యవసానాల గురించి వివరాలు తెలుసుకునేందుకు, పైగా వాటిని సంబంధిత ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులతో సరిపోల్చేందుకు ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న ప్రస్తుత చర్య ఆశ్చర్యపరిచేలా వుంది. ఎందుకంటే కొన్ని మాసాల క్రితమే (ఈ ఏడాది ఏప్రిల్‌లో) ఎన్నికల కమిషన్ సుప్రీం కోర్టుకు ఒక అఫిడవిట్ సమర్పించింది. అందులో ఇలా పేర్కొంది: "ఎన్నికల ముందు లేదా తర్వాత ఇవ్వాలనుకునే లేదా పంపిణీ చేసే ఉచితాలనేవి సంబంధిత పార్టీ విధాన నిర్ణయంగా వుంటుంది. అటువంటి విధానాలు ఆర్థికంగా సమర్థనీయమా కాదా? లేదా ఆయా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయా అనే ప్రశ్నను పరిశీలించాల్సింది, నిర్ణయించాల్సింది ఆ రాష్ట్ర ఓటర్లు." ఎన్నికల్లో గెలుపొందిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినపుడు తీసుకునే నిర్ణయాలు, ఆ రాష్ట్ర విధానాలను తాము నియంత్రించలేమని కూడా ఎన్నికల కమిషన్ పేర్కొంది. "చట్టంలో తగిన నిబంధనలు లేకుండా ఇటువంటి చర్య తీసుకోవడం అధికారాలను అతిగా ఉపయోగించడమే అవుతుంది." అని పేర్కొంది. కొన్ని మాసాల్లోనే ఎన్నికల కమిషన్ ఎందుకు మనస్సు మార్చుకుంది? జులైలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, ఉచితాల సంస్కృతిని విమర్శించడం, దీనికి ప్రతిపక్షాన్ని నిందించడమే ఇ.సి తన పూర్వపు వైఖరిని పున:పరిశీలించుకోవడానికి ఒక కారణమా? ఉచితాలపై రేగిన ఈ మొత్తం చర్చంతా కూడా ఆహారం, ఎరువులు, విద్యుత్ వంటి వాటికిచ్చే సబ్సిడీలన్నీ ప్రజా వనరులను వృథా చేయడమేనంటూ వెలువడే నయా ఉదారవాద అభ్యంతరాలను వ్యక్తం చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పుడున్న నయా ఉదారవాద పోకడ ప్రకారం...అభివృద్ధిని పెంపొందించాలంటే, కార్మిక వర్గానికి జరిగే బదిలీలను బడా పెట్టుబడిదారులకు చేసే బదిలీలతో భర్తీ చేయాలి. అందుకే, ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచితాలకు వ్యతిరేకంగా బిజెపి నేత ఒకరు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టినపుడు...దీనిపై చర్చించాల్సింది, ఎన్నికల కమిషన్ ఇచ్చిన హామీలు ఉచితాలా కాదా అనేది నిర్ణయించాల్సింది సుప్రీంకోర్టు కాదని సిపిఎం చెప్పింది. ఈ అంశం పూర్తిగా రాజకీయ పరిధికి సంబంధించింది. ప్రజాస్వామ్యంలో, రాజకీయ పార్టీలకు ఎన్నికల ప్రణాళికల్లో తమ వేదికను, హామీలను పేర్కొనడానికి స్వేచ్ఛ వుంది. వాటిపై నిర్ణయించాల్సింది, ఆమోదించాలా లేదా తిరస్కరించాలా అనేది చూడాల్సింది ప్రజలు. సంక్షేమ చర్యలకు సంబంధించి ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడమనేది ఎన్నికల్లో గెలుపొందిన రాజకీయ పార్టీకి గల విశేషాధికారం. 2013లో సుబ్రమణియం బాలాజి కేసులో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని కోరిన పిటిషన్‌ను అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వం లోని బెంచ్ విచారించింది. ఈ కేసును కొత్త ప్రధాన న్యాయమూర్తి ఏర్పాటు చేసే త్రిసభ్య ధర్మాసనం విచారించాలని, ఆగస్టు 26న తన పదవీకాలం చివరి రోజున జస్టిస్ రమణ ఆదేశించారు. అందువల్ల, ఉచితాలకు సంబంధించి ఎన్నికల వాగ్దానాల అంశం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో వుంది. అయినప్పటికీ, ఎన్నికల నిబంధనావళిలో కొత్త మార్గదర్శ కాలు చొప్పించేందుకు ఎన్నికల కమిషన్ తొందరపడడం ఆశ్చర్యాన్ని, మరింత అనుమానాన్ని రేకెత్తిస్తోంది. ఇది, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రత్యక్ష నగదు బదిలీలు, సంక్షేమ చర్యలను లక్ష్యంగా చేసుకోవడమా? అన్ని కేంద్ర పథకాలు నిజమైన సంక్షేమ చర్యలని ప్రధానమంత్రి భావిస్తున్నారు. అదే సమయంలో ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అటువంటి సంక్షేమ పథకాలను మాత్రం ఉచితాలుగా ముద్ర వేస్తున్నారు. ఎన్నికల కమిషన్ తాజాగా తీసుకుంటున్న చర్య ప్రధానమంత్రి అభిప్రాయాలను స్పష్టం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది.

# 5జి.. మోడీ, ముకేష్ అంబానీ జోడీ




ఎనిమిదిన్నరేళ్ల మోడీ ఏలుబడిలో బియ్యం, పప్పులు, నూనెల ధరలు ఎంత తగ్గాయన్నది తప్ప అచ్చే దిన్ అంటే సమాచార ధర తగ్గటం కాదు. 2013 ప్రపంచ ఆకలి సూచికలో 120కి గాను 63వ స్థానంలో ఉన్న మనం మరుసటి ఏడాది 55కు చేరాం. అలాంటిది మోడీ ఏలుబడి లోకి వచ్చాక 2021లో 116 దేశాల్లో వందవ స్థానానికి ఎందుకు దిగజారినట్లు? చౌకగా దొరికే సమాచారంతో జనాలు కడుపు నింపుకోలేకపోతున్నారా? ఇక పెంచిన చమురు పన్నులు, గ్యాస్ ధరల గురించి చెప్పనవసరం లేదు. అందువల్ల సమాచార ధర 300 నుంచి పదికి తగ్గించిన మోడీ ప్రతిభను పొగిడేవారు మిగతావాటి ధరలను ఆమేరకు తగ్గించకపోగా విపరీతంగా పెంచిన సంగతేమిటో చెబుతారా ?

మాంత్రికులు, మహా మాంత్రికులు కలిస్తే మహా భారతంలో ఘటోత్కచుడి కోసం ఆహార పదార్థాలను ఎలా సృష్టించారో మాయాబజార్ సినిమా చూస్తే తెలుస్తుంది. కానీ నేటి భారతంలో జనాలు కడుపు నింపుకొనేందుకు అన్నం కూరల కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. అరచేతిలో చౌకగా లభించే సినిమాలు, సీరియళ్లు, పోసుకోలు కబుర్లు, ఇతర సమాచారంతో కడుపు నింపుకొనేందుకు ఒక సెల్ ఫోను ఉంటే చాలు. ప్రధాని నరేంద్రమోడీ, ప్రముఖ పారిశ్రామిక, వాణిజ్యవేత్త ముకేష్ అంబానీ తాజాగా దేశ ప్రజలకు అందించిన అమూల్య సందేశమిదే! అక్టోబరు ఒకటిన ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్–2022 సభలలో 5జి సేవలను ప్రారంభించిన నరేంద్రమోడీ చెప్పిందేమిటి ?

"5జి (ఐదవ తరం) సాంకేతిక పరిజ్ఞానం విప్లవాత్మక మార్పులు తెస్తుంది. ఇది 130 కోట్ల మంది దేశ ప్రజలకు ఒక బహుమతి. నూతన యుగం వైపు ఒక ముందడుగు. అంతం లేని అవకాశాలకు ప్రారంభం. నూతన భారతం కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొనేది మాత్రమే గాక అభివృద్ధి, అమల్లో చురుకైన పాత్ర పోషిస్తుంది. ప్రపంచంలో సాంకేతిక అభివృద్ధి సారథిగా దేశం ఉంటుంది (2015లో 81వ స్థానంలో ఉన్నదానిని నరేంద్ర మోడీ 2022లో 40వ స్థానానికి తెచ్చారని పొగుడుతున్నారు. ఇదే కాలంలో పాకిస్తాన్ 131 నుంచి 87వ స్థానానికి ఎదిగింది. మన దేశం 41 ర్యాంకులు పెంచుకుంటే పాకిస్తాన్ 44 పెంచుకుంది. అయినా 40వ స్థానంలో ఉన్న మనం ప్రపంచ సారథి ఎలా అవుతామో ఆ గోమాతకే తెలియాలి). 2014లో ఒక్క ఫోనూ ఎగుమతి చేయని మనం ఇప్పుడు వేల కోట్ల విలువగల వాటిని ఎగుమతి చేస్తున్నాము. తక్కువ ఖర్చులో ఎక్కువ విశేషతలను ఫోన్లలో అమర్చుతున్నాము. దేశంలోని పేదలు నూతన సాంకేతిక పద్ధతులను అనుసరించేందుకు ముందుకు రావటాన్ని చూశాను. గతంలో కొన్నేళ్ల క్రితం ఒక జి.బి (సులభంగా అర్థం కావాలనుకుంటే ఒక కిలో అనుకుందాం) ధర రూ.300 ఉంటే, ఇప్పుడు రూ.10కి తగ్గింది. సగటున ప్రతి మనిషి నెలకు 14 జీబీలు వాడుతున్నాడు. అంటే నెలకు రూ.4,200గా ఉండేది రూ.125–150కి తగ్గింది. ప్రభుత్వ ప్రయత్నాలు దీనికి దోహదం చేశాయి. వీధుల్లో అమ్ముకొనే చిరువ్యాపారి కూడా ఇప్పుడు యుపిఐ (పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే వంటివి) వాడుతున్నారు. కూరగాయల వంటి వాటిని అమ్మేవారు కూడా నగదు వద్దు. యుపిఐ చేయమంటున్నారు. బ్రోకర్లు లేకుండా లబ్ధిదార్లకు నేరుగా ఫలాలు అందుతున్నాయి. ఈ దశాబ్దమే కాదు. ఇది భారత శతాబ్దం.నాల్గవ తరం పారిశ్రామిక విప్లవా నికి దేశం నాయకత్వం వహించనుంది. ఆత్మ నిర్భర్ గురించి చెప్పినపుడు జనాలు నవ్వారు, 2014లో కేవలం రెండే మొబైల్ ఫోన్ల తయారీ కేంద్రాలుంటే ఇప్పుడు 200కు పెరిగాయి...". ఇలా సాగుతుంది మోడీ వాక్‌ప్రవాహం.

అయితే...ప్రధాని చూడనివి, చూసేందుకు ఇష్టపడనివి, కనిపించనివి, కనిపించినా చూడనట్లు ముఖం తిప్పుకొనేవి, పోల్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ఎనిమిదిన్నరేళ్ల మోడీ ఏలుబడిలో బియ్యం, పప్పులు, నూనెల ధరలు ఎంత తగ్గాయన్నది తప్ప అచ్చే దిన్ అంటే సమాచార ధర తగ్గటం కాదు. 2013 ప్రపంచ ఆకలి సూచికలో 120కి గాను 63వ స్థానంలో ఉన్న మనం మరుసటి ఏడాది 55కు చేరాం. అలాంటిది మోడీ ఏలుబడి లోకి వచ్చాక 2021లో 116 దేశాల్లో వందవ స్థానానికి ఎందుకు దిగజారినట్లు? చౌకగా దొరికే సమాచారంతో జనాలు కడుపు నింపుకోలేక పోతున్నారా? ఇక పెంచిన చమురు పన్నులు, గ్యాస్ ధరల గురించి చెప్పనవసరం లేదు. అందువల్ల సమాచార ధర 300 నుంచి పదికి తగ్గించిన మోడీ ప్రతిభను పొగిడేవారు మిగతావాటి ధరలను ఆమేరకు తగ్గించకపోగా విపరీతంగా పెంచిన సంగతేమిటో చెబుతారా ?

ఇక అరవై ఐదేళ్ల ముకేష్ అంబానీ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్–2022 సభలో నరేంద్రమోడీ మనసెరిగి మెచ్చుకోలు మాటలు మాట్లాడారు? ఐదవతరం సమాచార పరిజ్ఞానం తోడ్పాటుతో ఇప్పుడున్న మూడులక్షల కోట్ల డాలర్ల జిడిపి 2047 నాటికి 40 లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని, రెండువేల డాలర్ల తలసరి ఆదాయం ఇరవైవేల డాలర్లకు పెరుగుతుందని చెప్పారు. 5జి సాంకేతిక పరిజ్ఞానం కోరుకున్నవారికి కోరుకున్నది ఇచ్చే కామధేనువు వంటిదని కూడా చెప్పారు. ఈ అరచేతిలో వైకుంఠానికి ఆధారం ఏమిటో, ఏ అంచనాతో చెప్పారో అడిగేందుకు అప్పటికి ఎంత మందిమి ఉంటామో చెప్పలేము.

ఐదవ తరం గానీ అంతకు ముందు తరాల వచ్చే సమాచార సాంకేతిక పరిజ్ఞానం గొప్పదే తప్ప జీవితాలను సమూలంగా మార్చేది కాదు. అదే సర్వస్వం కాదు. ప్రతి తరాన్ని ఆవిష్కరించినపుడు అంతకు ముందుతో పోల్చితే విప్లవాత్మక మార్పులనే చెప్పారు, అది ఆ రంగంలో నిజమే. అది జనజీవితాలను మార్చేట్లయితే ఒకటి నుంచి ఐదవ తరం (1జి నుంచి 5జి ) వరకు వచ్చిన విప్లవం పేదరికం, నిరుద్యోగాన్ని ఎంత మేరకు తగ్గించిందీ ఎవరైనా చెప్పగలరా? అమెరికాలో కూడా మన చౌక బియ్యం మాదిరి ఉచిత ఆహార కూపన్ల కోసం వరుసల్లో నిలిచే, ఇళ్ల అద్దెలు కట్టలేక వారాల తరబడి కార్లలో కాపురాలు చేసే జనం ఎందుకున్నట్లు? ఇప్పటి వరకు ప్రతి పది సంవత్సరాలకు ఒక నూతన తరం సెల్ ఫోను, పరిజ్ఞానం వచ్చింది. మూడు నుంచి ఐదు లక్షల కోట్లకు జిడిపిని పెంచేందుకు ఎంత కష్టపడుతున్నామో దానికి 4జి ఎందుకు దోహదపడలేదో పెద్దలు చెప్పాలి. 2024–25 నాటికి మన జిడిపి ఐదు లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని 2019లో ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. అది ఎప్పటికి జరుగుతుందనే అంచనాపై ఏకీభావం లేదు. 2026–27 నాటికి సాధిస్తామని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ చెబుతున్నారు. తరువాత 2033–34 నాటికి పది లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని కూడా చెప్పారు. రానున్న ఐదు సంవత్సరాల్లో స్థిరంగా ఏటా తొమ్మిది శాతం వృద్ధి సాధిస్తే 2028–29 నాటికి ఐదు లక్షల డాలర్లను సాధిస్తామని రిజర్వుబాంకు మాజీ గవర్నర్ డి.సుబ్బారావు చెప్పినట్లు 2022 ఆగస్టు పదిహేనవ తేదీ పత్రికలు ప్రకటించాయి.


5జి వస్తే జరిగేదేమిటి? నరేంద్ర మోడీ తొలిసారి అధికారానికి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల తరువాత డిజిటల్ ఇండియా పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక పుస్తకాన్ని ప్రచురించింది. దానికి ముందు మాట రాసిన ఆర్థిక సలహాదారు సిమ్మీ చౌదరి పేర్కొన్న అంశాల సారాన్ని చూద్దాం. నాలుగు సంవత్సరాల కాలంలో నేరుగా నగదు బదిలీ విధానం ద్వారా 438 ప్రభుత్వ పథకాలకు సంబంధించి రూ.6.21 లక్షల కోట్లను బదిలీ చేసినట్లు, తద్వారా రూ.1.1 లక్షల కోట్ల మేర ఆదా జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. ఒకసారి నకిలీ ఖాతాలను రద్దు చేసిన తరువాత 5జి వచ్చినా కొత్తగా మిగిలేదేమీ ఉండదు. ఇప్పటికే అనేక సేవలను అందుబాటులోకి తెచ్చినందున వాటి వేగం పెరగటం తప్ప ఒరిగేదేమీ ఉండదు. 2018 వరకు 3.21 లక్షల కామన్ సర్వీసు సెంటర్ల (సిఎస్‌సి) ద్వారా పది లక్షల మంది ఇప్పటికే పని చేస్తున్నారని పన్నెండు లక్షల మందికి ఉపాధి చూపుతున్నారని సిమ్మి పేర్కొన్నారు. ఈ పథకాన్ని 2006లో ప్రారంభించారు, ఆరు లక్షల గ్రామాలకు గాను ప్రతి ఆరింటికి ఒకటి చొప్పున లక్ష కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28 నాటికి ఉన్న సమాచారం ప్రకారం గ్రామానికి కనీసం ఒక కేంద్రం చొప్పున రెండున్నర లక్షల గ్రామాల్లో పెట్టాలన్నది లక్ష్యమని, ప్రస్తుతం 4,63,705 కేంద్రాల్లో నేరుగా, పరోక్షంగా 15లక్షల మంది ఉపాధి పొందుతున్నట్లు 2022 ఏప్రిల్ ఆరున కేంద్రమంత్రి చంద్రశేఖర్ పార్లమెంటుకు తెలిపారు. మరి 2018 నాటికే సిమ్మీ చెప్పినట్లు 22 లక్షల మంది ఉపాధి పొందుతుండగా తరువాత లక్షా 40 వేల కేంద్రాలు పెరిగినా పదిహేను లక్షలని మంత్రి చెప్పటమేమిటి? 5జి సేవలకు కొత్త పరికరాలు అవసరం కనుక వాటి ఉత్పత్తి, ఉపాధి పెరుగుతుందని చెబుతున్నారు. అది నిజమే కావచ్చు, పాత తరాల పరికరాల ఉత్పత్తి నిలిపివేసి కొత్తవాటికి మళ్లుతారు, అదే కార్మికులతో పని చేయిస్తారు, కొత్తగా వచ్చేదేముంటుంది?

జిఎస్ఎంఎ అంచనా ప్రకారం 5జి సేవల వలన భారత ఆర్థిక రంగానికి 2023 నుంచి 2040 మధ్య 455 బిలియన్ డాలర్ల లబ్ధి ఉంటుంది. ముకేష్ అంబానీ 2047 నాటికి మన జిడిపి మూడు నుంచి 40 లక్షల కోట్ల డాలర్లని చెప్పారు తప్ప ఏ పద్ధతిలో అంచనా అన్నది చెప్పలేదు. నామినల్ పద్ధతిలో ఆ నాటికి 30 లక్షల కోట్ల డాలర్లని, పిపిపి పద్ధతిలో 40 లక్షల కోట్లని కొంత మంది ఎప్పుడో అంచనా వేశారు. అంబానీ మూడు లక్షల కోట్లను నామినల్ అంచనాను తీసుకొని పిపిపి పద్ధతిలో రెండోదాన్ని తీసుకున్నారు. అది సరైన పోలిక కాదు ఇకపోతే 2021 జూన్ 21న ప్రకటించిన ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్ అంచనా ప్రకారం మన నామినల్ జిడిపి 2020లో 2.71 లక్షల కోట్ల డాలర్లు కాగా పిపిపి పద్ధతిలో 8.91 లక్షల కోట్లుగా ఉంది. 2011 నవంబరు 12 ఎకనమిక్ టైమ్స్‌లో మిన్హాజ్ మర్చంట్ రాసినదాని ప్రకారం అమెరికా సిటీ బ్యాంకు వేసిన అంచనా 2050 నాటికి భారత జిడిపి పిపిపి పద్ధతిలో 85.97 లక్షల కోట్ల డాలర్లు వుంటుందని, రెండవ స్థానంలో చైనా 80.02 లక్షల కోట్లు, మూడవ స్థానంలో అమెరికా జడిపి 39.07 లక్షల కోట్ల డాలర్లతో ఉంటుందని, మన దేశ జనాభా అప్పటికి 160 కోట్లకు చేరుతుందని తలసరి ఆదాయం 53 వేల డాలర్లు ఉంటుందని, 39 సంవత్సరాల పాటు సగటున ఏటా 8.1 శాతం వృద్ధి రేటు ఉంటేనే అనే షరతును కూడా ఉటంకించారు. వీటిలో దేనిని అంగీకరించాలి దేనిని తిరస్కరించాలి? ఈ అంచనాల్లో ఇంత తేడా ఎందుకున్నట్లు?

మాయ మహా మాయ లోకంలో ఉన్నాం! వశీకరణ విద్యలో ఆరితేరిన నరేంద్ర మోడీ మాటల మాంత్రికుడైతే, ముకేష్ అంబానీ కార్పొరేట్ లాభాల మహా మాంత్రికుడు. ఇద్దరికీ జోడీ కుదిరిందని ఎనిమిదేళ్ల అనుభవం చెబుతోంది మరి!!

## ఆ పిల్లలకి పాలు

తోటమాలి ఊరెళ్ళాడు
పది రోజులైంది
మొక్కలు తలలు వాల్చేసాయి
ఆశలు రాల్చేసాయి
తోటమాలి ఊరెళ్ళాడు గానీ
మొక్కల గురించి ఆలోచన లేదు
నీళ్లు ఎవరుపోస్తారు? తోటమాలికి
పని ఉండొచ్చు, కారణాలు ఏవైతేనేం?
అడవులే నశించిపోతై
సంరక్షించే వాడు లేకుంటే
సాదా మొక్కలవి
టాంక్‌లో జలనిధి వున్నా నీటినిల్వ వున్నా
సరఫరా లేక గొంతెండిపోతూ
నోరులేని మొక్కలు పేరులేని మొక్కలు
నెలలు వయస్సు వాటికి
గుంపు గుంపే అల్లాడుతూ
దినదిన ఎదుగుదల దేవుడెరుగు
మొక్కలు నిరసంతో ఉన్నాయి
అక్కడే ఉన్న ఒకటి రెండు చెట్లతో



మాట్లాడడం మొదలెట్టాయి
అవి జాలిగా ఔనౌనని సానుభూతి
ప్రకటించి సలహా ఇచ్చాయి
ఆశలు ఆవిరవుతున్నవేళ
ఇక తోటమాలికై ఎదురుచూపులు మాని
మొక్కలు భక్తి శ్రద్ధలతో ఆకాశాన్ని
ప్రార్థించాయి
మబ్బులొచ్చి ఆ పిల్లలకి పాలిచ్చాయి !

– కోటం చంద్రశేఖర్

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబరు 10న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతోంది.మారుతున్న ప్రపంచంలో యువకులు, మానసిక అనారోగ్యం వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రపంచ దేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు, పౌర సమాజ సంస్థలతో ఉన్న 150కిపైగా దేశాలకు చెందిన .మానసిక అనారోగ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలపై చూపించే ప్రభావాలను దృష్టికి తీసుకురావడానికి వేలాదిమంది స్వచ్ఛంద కార్యకర్తలు ఈ వార్షిక అవగాహన కార్యక్రమాన్ని జరుపుకుంటారు.ప్రపంచ దేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు, పౌర సమాజ సంస్థలతో ఉన్న సంబంధాలను ఉపయోగించి మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడంకోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ఈ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ నిర్వాహణకు సహకారం లభిస్తోంది....



గురజాల. శ్రీనివాసరావు. పార్స్ ట్రెజరర్.

## భోజన ప్రియులకు రుచికరమైన ఆహారం అందించాలి: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): భోజన ప్రియులకు రుచికరమైన ,నాణ్యమైన ఆహారాన్ని అందించి వారి మన్ననలను పొందాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి రెస్టారెంట్ నిర్వాహకులకు సూచించారు. రామంతాపూర్ మెయిన్ రోడ్ శుభం గార్డెన్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాండ్ మార్క్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, సినీ హీరోయిన్ హెబ్బా పటేల్, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు మందముల్ల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు రామన్న మురళి, రాజిరెడ్డి, అర్జున్ గౌడ్ ,ప్రశాంత్ వారి భాగస్వాములు కుటుంబ సభ్యులు అంబర్ పేట శంకర్, హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు కక్కిరేణి హరీష్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, ఎండి ముస్తాక్, దాచేపల్లి శ్రీధర్,బోసాని పవన్, సురం శంకర్ ప్రజలు పాల్గొన్నారు.

## సమస్త మానవాళికి యేసుక్రీస్తు బోధనలే మూలం..: టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ సుదర్శనం..



కల్లూరు, అక్టోబర్ 11 (ప్రజాపాలన న్యూస్): సమాజంలో సమస్త మానవాళికి యేసుక్రీస్తు బోధనలే మూలమని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు మానుకొండ డేవిడ్ సుదర్శనం అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఆ జిల్లా అధ్యక్షులు సేవియా నాయక్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డేవిడ్ సుదర్శన్ మాట్లాడుతూ క్రైస్తవులందరూ తమ హక్కుల సాధన కోసం కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చాలని, కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటుచేసి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. అనంతరం డేవిడ్ సుదర్శనంను జిల్లా పాస్టర్లు శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర కన్వీనర్ యం.నిరీక్షణ రావు, రీజనల్ కోఆర్డినేటర్ లాజర్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మధుసూదన్, మహిబాబూబాద్ జిల్లాలో తొమ్మిది మండల దైవజనులు పాల్గొన్నారు.

## పోలీసులు.. ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి: బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్



బెల్లంపల్లి అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: పోలీసులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ అన్నారు. పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం బెల్లంపల్లి సబ్ డివిజన్ తాండూర్ సర్కిల్ పరిధి లోని కన్నెపల్లి పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్ననలు పొందేలా, క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వ కంగా మాట్లాడాలని, వారు తీసుకొచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో గాని సర్వీస్ కు సంబంధించిన ఏలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనకు తెలపాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి. పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, వెంటనే పెండింగ్ కేసులను పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల నివారణ గురించి నిఘా ఏర్పాటు చేయాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ఆకస్మి కంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. దొంగతనాల నిర్మూలన కై గ్రామాలలో, దుకాణాల్లో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సిఐ కే, జగదీశ్, కన్నేపల్లి ఎస్సై సురేష్ ,భీమిని ఎస్సై వెంకటేష్ , తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులమతాలను రెచ్చగొట్టే బీజేపీ పార్టీని ఓడించాలి: గూడెం మహిపాల్ రెడ్డి



చౌటుప్పల్, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి):చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్లో 1వ,13వ వార్డుల టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ప్రజలు చాలా మేధావులు,చైతన్య పరులని అభివృద్ధి చేసేవారికే ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారనికెసిఆర్ నాయకత్వం లో సంక్షేమం ఒకవైపు,అభివృధి ఒక వైపు జరుగుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏమి నిధులు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు కులలను,మతాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని,రాజ గోపాల్ రెడ్డి సొంత లాభాలు,కాంట్రాక్ట్ ల కోసం ఉప ఎన్నికలు తెచ్చారని ఆరోపించారు. మునుగోడు ప్రజలు బీజేపీ పార్టీ కి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో అధిక మెజార్టీ సాధించి అభివృద్ధిలో భాగమవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ వస్తే మోటర్లకి మీటర్లు పెడతారని,సంక్షేమ పథకాలు కావాలో అభివృద్ధి నిరోధక పార్టీ కావాలో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. నవంబర్ 3న ప్రజలు టీఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి చారిత్రాత్మక తీర్పు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు,ఎమ్మెల్సీ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు చింతా ప్రభాకర్,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వార్డుకౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో బీజేపీ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు:తమ్మినేని వీరభద్రం



చౌటుప్పల్, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి):మునుగోడు ఎన్నికలలో ఓడిపోతామన్న భయంతో విచక్షణ కోల్పోయి బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతున్నారని సీపీఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. చౌటుప్పల్ మండలం జైకేసారం, నేలపట్ల, మందోల్లగూడెం గ్రామాలలో పర్యటించి మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. రాజగోపాల్ రెడ్డి జనం సమస్యలు పట్టించుకోకుండా తన స్వప్రయోజనాల కోసమే పార్టీని వాడుకొని ప్రజలను పక్కన పెట్టారని, తాను కాంట్రాక్టర్లకు అమ్ముడుపోయానని స్వయంగా ఒప్పుకున్నారని ఇప్పుడు ఏం మొహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మునుగోడు ప్రజలు సాయుధ పోరాట స్ఫూర్తితో నిండిన చైతన్యవంతులని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ నాయకులకు తాము ఓడిపోతామని అర్థమయ్యే ఆ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో మతకల్లోలాలు,అల్లర్లు సృష్టిస్తున్న బీజేపీని ఓడించాలని కోరారు. కారు గుర్తుపై ఓట్లు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మండల, మున్సిపల్, కార్యదర్శులు గంగాదేవి సైదులు, బండారు నరసింహ. నాయకులు తడక మోహన్, బుట్టి కృష్ణ, కొండే శ్రీశైలం, బోదాసు వెంకటేశం, పల్లె మధు కృష్ణ, రాగిరు కృష్ణయ్య, జహంగీర్, శ్రీనివాస్, దొడ్డి శేఖర్, బయ్య దామోదర్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కలకోట ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ల వితరణ



బోనకల్, అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట ఉన్నత పాఠశాలలో సోమవారం తోక చిచ్చు చెన్నంరాజు జ్ఞాపకార్థంగా వారి కుమారులు మురళీధర్ రాజు, సత్యనారాయణ రాజులు రూ 4 లక్షల విలువ చేసే అది కంప్యూటర్లు ఫర్నిచర్ ను తల్లి సత్య సావిత్రి, ఎంఈఓ ఎం ఇందిరా జ్యోతి చేతులమీదుగా అందజేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకుగాను గ్రామానికి చెందిన పిసిసి సభ్యుడు పైడిపల్లి కిషోర్ ఎన్నారై లను ఆశ్రయించాడు. స్పందించిన వారు విద్యార్థుల కోసం కంప్యూటర్లు ఫర్నిచర్ తో పాటు ఎలక్ట్రికల్ పనులను కూడా పూర్తి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతగానో అవసరం అన్నారు. విద్యార్థులు దాతలు ఇస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత, ఎస్ఎంసి చైర్మన్ రత్నాకర్, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన మాతృశ్రీ కళాశాల విద్యార్థులు



చౌటుప్పల్, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) చౌటుప్పల్:మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆదివారం విడుదల చేసిన డిగ్రీ రెండవ మరియు నాల్గవ సెమిస్టర్ ఫలితాలలో మరోసారి అద్భుతమైన ఫలితాలతో 5 గురు విద్యార్థులు 10/10 సాదించరు,బి.అఖిల,నాతి శ్రుతి,గంగదేవి శిరీష,సయ్యద్ అమిషా బేగం,వీరమల్ల పూజిత వీరితో పాటు 40 మందికి పైగా విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ గ్రేడ్ పాయింట్లు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ ఎం సుభాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవొచ్చని తెలియచేశారు,అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ ఎం.సుభాష్ రెడ్డి డైరెక్టర్ జి.శ్రీనివాస్ ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మరియు అధ్యాపక బృందంతో కలిసి బహుమతులు అందచేయటం జరిగింది.

## దూసుకుపోతున్న చలో చూద్దాం.. యూట్యూబ్ ఛానల్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 06 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఉరుకులు, పరుగుల, జీవితంలో ప్రజలందరూ ప్రతిరోజు బిజీబిజీగా విమానం కంటే వేగంగా ప్రయాణిస్తున్న ఈరోజుల్లో ప్రశాంతత కోసం ఒక నిమిషం గడిపేందుకు ఎదురు చూస్తాం.! ఆ నిమిషమే ప్రకృతిలో అయితే మనసుకు ఇంకా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఈ ప్రశాంతత కోసం ఎక్కడో వైజాగ్, బెంగళూర్, చెన్నై, కి వెళ్లాల్సిన అవసరం లేదు. అవును ఆశ్చర్యపోతున్నారా మీరు విన్నది నిజమే' మన కొమురం భీం జిల్లాలో ఎన్నో ప్రకృతి అందాలు ఆరబోసిన ఇలాంటి కొత్త ప్రదేశాన్ని చలో చూద్దాం యూట్యూబ్ ఛానల్, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన టీం పరిచయం చేసింది. ఇప్పుడు ఒక "హాట్ టాపిక్ గా మారింది". అంతేకాదండోయ్ అక్కడ కారు అడవిలో ఒక వ్యక్తి జీవితాన్ని కూడా పరిచయం చేసింది. రాత్రి ఒక్కడే కాలం గడుపుతూ తన జీవితాన్ని సాగిస్తున్నాడు. ఇలా మరెన్నో ప్రకృతి అందాలు కొమురం భీం జిల్లా చలో చూద్దాం..యూట్యూబ్ ఛానల్ అతి త్వరలో మరిన్ని వింతలు విశేషాలను మన ముందుకు తెబోతుంది. ఇప్పటికే వీక్షకుల మెప్పు పొంది ప్రజాదరణ పొందింది.

## కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్సీపి ధర్నా

### రేషన్ బియ్యం అక్రమ దందా ను ఆరికట్టాలని డిమాండ్



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 10, ప్రజాపాలన: రేషన్ బియ్యం అక్రమ దందా ను ఆరికట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జుమ్మిడి గోపాల్ మాట్లాడుతూ కోటపల్లి మండలంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 63 పైన రోజుకూ కొన్నిటన్నుల రేషన్ బియ్యం పక్కదారి పడుతోందని ఇదే విషయం పైన చాలా సార్లు రెవెన్యూ సిబ్బంది కి, విజిలెన్స్ సిబ్బందికి విన్నవించినా మండల,జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని,కోటపల్లి మండల సరిహద్దు లో మహారాష్ట్రలోని సిరొంచ ఉంది, అక్కడి దళారుల తో కోటపల్లి మండల అధికారులు చేతులు కలిపి అక్రమ రేషన్ బియ్యం దందా కు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇట్టి అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని, అక్రమ రేషన్ బియ్యం దందా ను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్, ప్రగతిశీల యూత్ లీడర్ జిల్లా కార్యదర్శి బెక్కం కాంతయ్య, యూత్ కార్యదర్శి వెంగల శ్రీనివాస్, వాసుమల్ల క్రాంతి, నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ జాడి నరేందర్,ఇఫ్ట్ జిల్లా నాయకులు లక్షన్, తదితరులు పాల్గొన్నారు..

## రైతులను ఆదుకోవాలని తహశీల్దార్ కు వినతి



తల్లాడ, అక్టోబర్ 10 (ప్రజాపాలన న్యూస్): నకిలీ మిరప నారు వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సోమవారం బిజెపి ఆధ్వర్యంలో తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు ఆపతి రామారావు మాట్లాడుతూ మిర్చి సాగు చేసిన రైతులు లక్షల్లో ఖర్చు పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి నారు పూత రాకపోవడంతో నష్టపోయారన్నారు. తక్షణమే వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరంరాజు, కృష్ణారావు, నాగేశ్వరావు, తదితరులు ఉన్నారు.

## రామాయణ మహా గ్రంధాన్ని అందించిన మహెూన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి

### జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్.



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 9, ప్రజాపాలన :రామాయణం మహా గ్రంధాన్ని రచించి మనకు అందించిన మహెూన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బడుగు వర్గాలకు చెందిన వాల్మీకి రామాయణం మహా గ్రంథాన్ని రచించి ఆదికవిగా పేరుగాంచారని అన్నారు. సామాన్యుడు తలుచుకుంటే చేయలేనిది ఏదీ లేదని నిరూపించారని తెలిపారు. వాల్మీకి స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని, అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## గోదావరి వరద ప్రాంత ప్రజలకు నేటికీ అందని 10000 రూపాయలు ఆర్థిక సహాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా పాలన. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని ముంపు ప్రాంత ప్రజలకు గత జులై, ఆగస్టు నెలలో వచ్చినటువంటి వరదల కారణంగా దెబ్బతిన్నటువంటి ఇండ్ల నష్టపరిహారాలు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం పదివేల రూపాయలు నేటికీ అందలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క ఇండ్లు కూలిపోయి విపరీతమైన ఆస్తి నష్టం సంభవిస్తే ప్రభుత్వం 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. అయితే ప్రకటించినటువంటి 10000 రూపాయలు కొంతమంది ఎకౌంట్లోనే పడి మిగతా కొంతమంది ముంపు ప్రాంత బాధితులకు డబ్బులు అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు వారిని అడిగితే మీకు పెయిడ్ చూపస్తున్నదని , రెవిన్యూ డిపార్ట్మెంట్ వారిని అడిగితే ఇంకా వస్తాయి బ్యాంక్ స్టేట్మెంట్లు ఇవ్వండి అని వారు చెబుతున్నారని ,బ్యాంక్ స్టేట్మెంట్లు ఇచ్చినా గాని నేటికీ ఎకౌంట్లో డబ్బులు పడకపోవడం ఏంటని ముంపు ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హరివిని డిపార్ట్మెంట్ వారు మాత్రం మాకేమి సంబంధం లేదన్నట్లు చేతులు దులుపుకుంటున్నారని ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఇదేంటి అని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారిని అడిగితే మేము కలెక్టర్ గారికి పంపించాము అని చెప్పడం జరిగినది. ఇకనైనా ప్రభుత్వం ప్రకటించినటువంటి 10000 రూపాయలు త్వరితగతిన ముంపు ప్రాంత ప్రజలకి వచ్చేలా చూసి మమ్మల్ని ఆదుకుంటారని ప్రజలు కోరుతున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొర్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |


## ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో రిటైర్డ్ సింగరేణి కార్మికులకు ఘన సన్మానం..



మణుగూరు మండలం ప్రజా పాలన : సింగరేణి కాలేజ్ ఏరియా ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మహమ్మదీయ మజీద్ కమిటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏరియాలో వివిధ గనులు డిపార్ట్మెంట్లలో సింగరేణి ఉద్యోగులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన సయ్యద్ మోహినుద్దీన్ (వెహికల్ డ్రైవర్ ఓసీ-2 బ్లాస్టింగ్ సెక్షన్) మహమ్మద్ రఫీ (డ్రిల్ ఆపరేటర్ ఓసి-2) షేక్ యాకుబ్ అలీ జూనియర్ అసిస్టెంట్ జాఫర్ ఓసి-2 డోజర్ సెక్షన్) ఇద్రీస్ అహ్మద్ (సెక్యూరిటీ గార్డ్ జిఎం కార్యాలయం) లను శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు వారు చేసిన సేవలను మరియు సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సామాజిక సేవా కార్యక్రమాలకు వారు అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. వారి విశ్రాంతి జీవితం ఆనందమయం కావాలని ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆ భగవంతుడు వారిని వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆకాంక్షిస్తూ వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మహమ్మదీయ మజీద్ కమిటీ సభ్యులు సభ్యులు షేక్ అబ్దుల్ రవూఫ్, ఎండి అమీన్, ఎండి హబీబ్, మహమ్మద్ షాబుద్దీన్, కలీం పాషా, అమానుల్లా,ఎండీ షబ్బీర్ పాషా, అన్వర్ బేగ్, యూసఫ్, గఫార్ ,పర్వేజ్, నూర్ అహ్మద్ ఎం డి ఎస్ బాబా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోండి: డాక్టర్ మణి కంఠ రెడ్డి



అశ్వాపురం మండలం ప్రజా పాలన :భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఆశ్వాపురం మండలం నందు ఐటీడీఏ భద్రాచలం వారి సహకారంతో వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల గొంది గూడెం గ్రామంలో ప్రత్యేక వైద్య నిపుణుల చేత తేదీ 11.10.2022 అనగా మంగళవారం సమయం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించబడును ఈ వైద్య శిబిరం నందు ఎంతో అనుభవం కలిగిన స్త్రీల వైద్య నిపుణులు చిన్న పిల్లల వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చెవి గొంతు వైద్య నిపుణులు సాధారణ వైద్య నిపుణులు మరియు కీళు ఎముకల వైద్యులు కూడా పాల్గొనిదరు మరియు అవసరమైన గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయబడును అలాగే వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వబడును కావున ఈ యొక్క అవకాశాన్ని మండల ప్రజలు అందరూ తప్పకుండా వినియోగించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మణికంఠ రెడ్డి ఈ ప్రకటనలో తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 10 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులోని నీటిని తూముల ద్వారా బయటకి వదలడం ఆపాలని ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డిలిఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల తర్వాత ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు పూర్తిగా నుండి అలుగు పారుతున్న శుభ సందర్భంగా రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కానీ అధికారులు కొంతమంది వ్యక్తులు నీటిని వృధాగా బయటకి విడుదల చేశారు, పెద్ద చెరువును నమ్ముకుని సుమారు 1500 మత్స్యకారుల (ముదిరాజులు) కుటుంబాలు చెరువు పై ఆధారపడి జీవిస్తున్నారు, నీటిని విడుదల చేయకుండా ఆపాలని కోరుతున్నాను, అలాగే చిన్న చెరువులో గతంలో అభ్యంతరాలు వ్యక్తం చేసిన మున్సిపల్ అధికారులు పార్కు కొరకై సుమారుగా 50 లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేశారు వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు., అదేవిధంగా వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, ఆదిభట్ల మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, నాయకులు సతీష్ గౌడ్, నవీన్ రెడ్డి,కావలి బగ్గరములు, సుధాకర్ రెడ్డి , రైతులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ములాయం సింగ్ యాదవ్ మరణం పట్ల అఖిల భారత యాదవ సంఘం సంతాపం



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 10 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు ఎలిగపల్లి శ్రీరామ్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని తెలిపారు వారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ములాయం సింగ్ యాదవ్ గారి చిత్ర పటానికి రంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్ల జగదీశ్వర్ యాదవ్ తో కలిసి నివాళులు అర్పించడం జరిగింది...ఈ కార్యక్రమంలో చింతం బాలరాజు యాదవ్, దండే శ్రీశైలం యాదవ్, చీమల కృష్ణ యాదవ్, ముద్దం వెంకటేష్ యాదవ్, చింతం రఘు యాదవ్, బద్దుల మహేందర్ యాదవ్, మారమోని శ్రీనివాస్ యాదవ్, గూడేటి ధనరాజ్ యాదవ్,జెనిగే వెంకటేష్ యాదవ్, దాయి నవీన్ యాదవ్,ఎలిగపల్లి శ్రీకాంత్ యాదవ్, ఎలిగపల్లి భాస్కర్ యాదవ్,చింతం రాఘవేందర్ యాదవ్ మడుపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## సాయి కృష్ణ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ కు వినతి



వేండిపల్లి, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లోని సాయి కృష్ణ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుకు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా కాలనీలో 1వ లైను మరియు 3వ లైన్ లో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కార్పొరేటర్ సాధ్యమైనంత తొందరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రపోజల్ పెట్టించి కొత్తగా లైన్ వేయిస్తానని హామీ ఇచ్చారు.

## బీజేపీ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదు: మహారెడ్డి భూపాల్ రెడ్డి



చౌటుప్పల్, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :చౌటుప్పల్ మండలం నేలపట్ల, కుంట్లగూడెం గ్రామంలో నారాయణపేట శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని, గత ప్రభుత్వాలు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, రాజగోపాల్ రెడ్డి మూడున్నర సంవత్సరాలలో ఒక్క రూపాయి అభివృద్ధి కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం మీద రాజగోపాల్ రెడ్డి పిచ్చి కూతలు మానుకోవాలని హెచ్చరించారు. కాంట్రాక్టుల కోసమే బిజెపిలో చేరానని స్వయంగా రాజగోపాల్ రెడ్డి ఒప్పుకోవడం ఆయన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందని, డబ్బుంటే ఏదైనా సాధ్యమే అనే ధీమాతో రాజగోపాల్ రెడ్డి ఉన్నాడని,త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. గత ప్రభుత్వాలలో పథకాలన్నీ శిలాఫలకాలకే పరిమితమయ్యాయని కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కార్యరూపం దాల్చి ప్రతి ఇంటికి అన్ని పథకాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కప్పల శీను, టిఆర్ఎస్ అధ్యక్షులు పబ్బతి ఆంజనేయులు, సింగిల్ విండో చైర్మన్ పబ్బతి వెంకటయ్య, చౌట నరసింహ, మాజీ ఎంపిటిసి బత్తుల శంకర్, టిఆర్ఎస్ కార్యదర్శి బూడిద లింగస్వామి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసి విఆర్ఎల నిరసన



జన్నారం, అక్టోబర్ 10, ప్రజాపాలన: విఆర్ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తాహసిల్దర్ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం 77వ రోజు వివిధ గ్రామాల చెందిన విఆర్ఎలు తాహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపి తాహసిల్దార్ ఇట్యాల కిషన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల విఆర్ఏ సంఘం అధ్యక్షుడు జగ్గిషేట్టి రాజశేఖర్ మాట్లాడుతూ విఆర్ఎలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామిలాని చెప్పి, వాటిని అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. విఆర్ఏ సమస్యలు పట్టించుకోకుండా వదిలేసిందని వారి ప్రదాన డిమాండ్లు అయిన పే, స్కేల్, జీవోను వేంటనే విడుదల చేయాలని, అర్హత గల విఆర్ఏ లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, యాభైఐదు సంవత్సరముల పైబడిన విఆర్ఏ స్థానంలో వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వానికి విఆర్ఎలు చేసే సరైన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో విఆర్ఏ మండల ఉపాధ్యక్షుడు దాసండ్ల రాజలింగు, ప్రధాన కార్యదర్శి కాసారపు శీనివాస్, కోశాధికారి బోడ్డు రాజుకుమార్, ప్రచార కార్యదర్శులు గుమ్ముల శ్రీనివాస్, ముగ ప్రసాద్, మగ్గిడి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు ముంపు ప్రాంత ప్రజలను ఆదుకోవాలి: జేఏసీ బృందం



బూర్గంపాడు మండలం ప్రజా పాలన :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపహాడ్ మండలాన్ని పోలవరం ముంపు మండలం గా ప్రకటించాలని గత 53 రోజులుగా మండల వాసులు దీక్ష చేస్తున్నారు. బూర్గంపాడు మండల ప్రజలుగోదావరి వరదల వల్ల సర్వం కోల్పోయి, ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు స్పందించి న్యాయం చేయాలని దీక్ష చేస్తున్నారు. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు వల్ల మా ప్రాంతం మొత్తం కూడా వరదమయంగా మారుతుందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత జులై నెలలో వచ్చినటువంటి వరదల కారణంగా మా ప్రాంతం మొత్తం కూడా నీట మునిగి ఆస్తి నష్టం సంభవించింద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకసారి సునిసితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ముంపు ప్రాంతానికి పోలవరం ప్యాకేజీ ప్రకటించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి ఈరోజు ముఖ్య అతిథులుగా భద్రాచలం పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి మరియు పూల పెల్లిసుధాకర్ రెడ్డి, జక్కం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. జెఏసికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై ను కలిసి బూర్గంపహాడ్ మండల ప్రజల తరపున వినతిపత్రం అందిస్తానని అన్నారు.

# కోర్టు నూతన భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి: న్యాయవాదులు డిమాండ్



మధిర రూరల్ అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక కోర్టు నూతన భవనం నిర్మాణం వెంటనే చేపట్టాలని న్యాయవాదులు డిమాండ్ చేశారుసంవత్సరాలు గడుస్తున్న స్పందించని అధికారులు, కాంట్రాక్టర్.పశువుల ఆసుపత్రిలో కోర్టు.. ఇంకా ఎంతకాలం ఈ అవస్థలు.హామీలకే పరిమితమైన మధిర కోర్టు నూతన భవన నిర్మాణం.పశువుల ఆస్పత్రిలో ఇక విధులు నిర్వహించలేమని తేల్చి చెబుతున్న న్యాయవాదులు.కోర్టు నూతన భవన నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన న్యాయవాదులు. ఈ సందర్భంగ్గా వారుమాట్లాడుతూ ఎంతో రాజకీయ చైతన్యం ఉన్న మధిర ప్రాంతంలో నిజాం కాలం నుండి సుదీర్ఘకాలంగా మధిర కోర్టు ప్రజలకు అందుబాటులో ఉంది. కాలక్రమమైన ఈ భవనంకాస్త శిథిలావస్థకుచేరడంతోన్యాయవాదులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్కు, జిల్లా న్యాయమూర్తికి వినతి పత్రాలు అందజేసి నూతన భవన నిర్మాణం చేపట్టాలని కోరడంతో నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అన్ని విధాల సిద్ధమై బడ్జెట్ కేటాయించడం జరిగిందని పేర్కొని నేటికీ సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు మధిర కోర్టు నూతన భవన పనులు చేపట్టకపోవడం సోషనీయమని న్యాయవాదుల పేర్కొంటూ వెంటనే నూతన భవనాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె కు న్యాయవాదులు ఈ రోజు పిలుపునిచ్చారు.ప్రస్తుతం పశువుల ఆసుపత్రిలో నడుస్తున్న కోర్టులో సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కక్షిదారులు కూడా సరైన వసతులు లేవని వారు వాపోతున్నారు. పశువుల ఆసుపత్రిలో దుబ్బర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి వస్తుందని వాపోతున్నారు. నూతన కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ నూతన భవనం నిర్మాణం చేపట్టానికి ఎందుకు జాప్యం జరుగుతుంది. దీనిపై ఉన్నతాధికారులు ఎందుకు స్పందించట్లేదు అని న్యాయవాదులు ప్రశ్నిస్తున్నారు. పశువుల ఆస్పత్రి కోర్టు భవనంలో విధులు నామమాత్రంగా నిర్వహిస్తూ భోజన సమయం శిథిలావస్థ కోర్టులోనే జరుపుతున్నామని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నూతన కోర్టు నిర్మాణ పనులను చేపట్టాలని కోరుతూ నేటి నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నంబూరి జనార్ధన్ రావు, దిరిశాల జగన్ మోహన్ రావు, వానంశెట్టి కోటేశ్వరరావు, సుంకు మోహన్ దాన్, బైరాభట్ల శ్రీనివాన్, నెల్లూరు రవి, కావూరి రమేష్, చింతల గోపాల్, జింకల రమేష్, వెంకట్రావు, గంధం శ్రీనివాన్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి




మధిర అక్టోబర్ 10 (ప్రజా పాలన ప్రతినిధి) ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శశిధర్ సూచించారు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు పారా మెడికల్ బృందం ఆధ్వర్యంలో మధిర టౌన్లో మధిర వన్ సబ్ సెంటర్ పరిధిలోని యాదవ బజార్ షాదిఖానా ప్రాంగణంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కు మరియు గర్భిణీలకు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా రోజువారిగా షుగర్ బిపి మందులు వాడే వారికీ వృద్ధులకు నెలకు సరిపడా టాబ్లెట్ లు ఇచ్చినారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు గురించి పరిసరాల పారిశుధ్యం గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి సంపూర్ణముగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది పిహెచ్ఎన్ గోలి రమాదేవి హెచ్ఇఒ గోవింద్ హెచ్ఎస్ సుబ్బలక్ష్మి మాతా శిశు సంరక్షణ నోడల్ పర్సన్ కౌసెల్య టీబీ ఎయిడ్స్ లెప్రసీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య ఎఎన్ఎమ్ లక్ష్మి హెచ్ఎ శ్రీనివాస్ ఆశ కార్యకర్తలు అల్లిక నాగమణి యస్కె అంజూ బేగం యస్కె ముంతాజ్ బేగం ఐసిడిఎస్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో మదర్ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



మేడిపల్లి, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మదర్ హాస్పిటల్స్ మరియు ఐవిఎఫ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మరియు హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ప్రశాంతి రెడ్డి, డాక్టర్ నవీన మాట్లాడుతూ బోడుప్పల్,పీర్జాదిగూడ కార్పొరేషన్ ల ప్రాంతాలలోని గర్భస్థ మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మరియు పిల్లలు లేని తల్లిదండ్రులకు ఐవిఎఫ్ సెంటర్ ద్వారా టెస్ట్ ట్యూబ్ బేబీలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు డిప్యూటీ మేయర్లు కార్పొరేటర్లు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ



బూర్గంపాడు మండలం ప్రజా పాలన.:మొహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొనిమిలాద్ ఉన్ నబీ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ సారపాక ఆధ్వర్యంలో తలపెట్టిన మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర రాష్ట్రవ్యాప్త పరిచయ కార్యక్రమం లో భాగంగా, మహనీయులు మహమ్మద్ గారి జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను బూర్గంపహాడ్ మండలంలోని వివిధ రాజకీయ ప్రముఖులకు మరియు బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ గారికి బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మహనీయులు మహమ్మద్ జీవితం సమస్త మానవ సమాజానికి ఆదర్శ ప్రాయమని, ప్రతి ఒక్కరూ ప్రవక్త జీవిత చరిత్ర చదివి స్ఫూర్తి పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ సారపాక యూనిట్ అధ్యక్షులు జహీర్ భాషా , సభ్యులు ఇషాక్, సైదుద్దీన్, ఇబ్రహీం, సలీం మరియు బూర్గంపహాడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోహైల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రావినూతల గ్రామంలో పర్యటించిన ఎంపీ నామా

**ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శ**



బోనకల్, అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: టీఆర్ఎస్ ( బీఆర్ఎస్ )లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలో పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల తో కలసి ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా సీపీఎం జిల్లా నాయకులు యనమదల విక్రమ్ తండ్రి జోషి( 72) ఇటీవల మరణించగా వారి స్వగ్రాహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలానే వట్టికొండ రాధాకృష్ణ మూర్తి కుటుంబ సభ్యులను చేబ్రోలు రామారావు ,సీతమ్మ కుటుంబ సభ్యులను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, టీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు , గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, అంబటి సుధాకర్, సూర్యదేవర సుధాకర్ , చావా హనుమంతరావు, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, భాగం నాగేశ్వరరావు , ఉద్దండు , సురేష్ , నరేష్ , కొండలు , గ్రామశాఖ అధ్యక్షుడు బంధం తిరుపతి , ప్రేమనందం, బాణోత్ కృష్ణ , మంగయ్య , రావూరి వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా నాయకులు వై. విక్రమ్, సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం ఖమ్మం వన్ టౌన్ సెక్రెటరీ జబ్బార్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ పంతులు, గుగులోత్ నరేష్ , నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు , రేగళ్ల కృష్ణప్రసాద్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పై కాంగ్రెస్ నాయకులు చేసేది తప్పుడు ప్రచారం: టిఆర్ఎస్



మధిర అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ కార్యాలయంలో దళిత బంధు తెచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చేది ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో దళితులు అందరికీ దళిత బంధువస్తుంది నియోజకవర్గం లో లబ్ధిదారుల ఎంపిక రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ద్వారా జరుగుతుంది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూదళిత బంధు ఇచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వంఅవునా కదా అనేది కాంగ్రెస్ నాయకులు చెప్పాలి అనవసర తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ సహించబోము. దళిత బంధు ఇచ్చేది మేమే కాంగ్రెస్ లో చేరండి అంటూ తప్పుడు ప్రచారం చేసే కాంగ్రెస్ నాయకుల బ్రోకర్ మాటలు నమ్మొద్దు.దళిత బంధు పై కాంగ్రెస్ నాయకులు చేసేది తప్పుడు ప్రచారం అని దానిని ఎవరూ నమ్మొద్దని టీ.ఆర్.ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దళితుల అభ్యున్నతికి ఏ నాయకుడు ఆలోచన చేయని విధంగా కేసీఆర్ ఆలోచన చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి వారి అభ్యున్నతికి మార్గం చూపించాలని దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు ఇప్పటికే అది విజయవంతంగా అమలు జరుగుతోందని తెలిపారు దళిత బంధు తీసుకువచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వంఇచ్చేది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారని స్పష్టం చేశారు మధిర నియోజకవర్గంలో చింతకాని మండలంలో ఇప్పటికే అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు అందిందని వాటితో ఏర్పాటు చేసుకున్న వ్యాపారాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫోటోలు పెట్టుకొని సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు కానీ దళిత బంధు పథకం విజయవంతంగా సాగుతుందని తమ ఉనికిని కోల్పోతున్నామని భయపడి కాంగ్రెస్ నాయకులు దళిత బంధు అమలు పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు దళిత బంధు ఇచ్చేది తమ నాయకుడు భట్టి అని కాంగ్రెస్ పార్టీలో చేరితే దళిత బంధు ఇప్పిస్తాం అంటూ తప్పుడు ప్రచారాలు చేయడం పనికిమాలిన చర్య అన్నారు మధిర నియోజకవర్గంలో అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు వస్తుందన్నారు నియోజకవర్గంలో దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ద్వారా జరుగుతోందని ఎవరు కంగారు పడవద్దని స్పష్టం చేశారు కంగారు పడి కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. దళిత బంధు పథకం తెచ్చింది ఇచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వం అవునా కదా అనేది కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీపీ మెండెం లలిత, మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు , పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ , కనకపూడి పెద్ద బుచ్చయ్య నాయకులు మేడికొండ కిరణ్ మెండెం వెంకయ్య ఎర్రగుంట రమేష్ నంద్రు తిమోతి, బుర్రి బాబు, గూగులోతు కృష్ణ తదితరులు ఉన్నారు

## వంశీకి నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్..



తల్లాడ, అక్టోబర్ 10 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన గోపిశెట్టి వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ సోమవారం నరసింహారావుపేటలో వంశీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంశీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో గోగినేని తిరుమలరావు, కోసూరు రామారావు, సూద నాగేశ్వరరావు, పులి నరసింహారావు, లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## విఆర్ఏ సమస్యలపై నిర్బంధం చేసిన తాసిల్దార్ కార్యాలయం




మధిర అక్టోబర్ 10ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో వీఆర్ఏ సమస్యలపై78 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి వీఆర్ఏ లకు గవర్నమెంట్ ఎటువంటి హామీ ఇవ్వనందున రాష్ట్ర కమిటీ తాసిల్దార్ కార్యాలయ దిగ్బంధనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవినేని పుల్లారావు కోట నరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం విఆర్ఓ వ్యవస్థ రద్దు చట్టంలో భాగంగా వీఆర్ఏలకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి పే స్కేలు వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్స్ ఇస్తానని చెప్పి జాప్యం జరుగుతున్న తరుణంలో పలుమార్లు మంత్రులకు ఎమ్మెల్యేలకు మెమోరండం ఇచ్చి ఉన్న ఎటువంటి పురోగతి లేని కారణంచేత సమ్మె మొదలుపెట్టడం జరిగిందని గవర్నమెంట్ ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా జాప్యం చేసుకుంటూ కాలం వెల్లదీస్తుందని ఇకనైనా గవర్నమెంట్ విఆర్ఎల పట్ల సానుకూలంగా స్పందించి మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చవలసిందిగా ముఖ్యమంత్రి ని కోరుతున్నాము లేకపోతే ముందు ముందు సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో మండల పరిధిలో అన్ని గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ వారిఆర్థిక సహాయం



మధిర అక్టోబర్, 10. ప్రజాపాల ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు లైన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ వారి ఆర్థిక సాయం తో మున్సిపాలిటీ వారిచెందిన చిరు వ్యాపారస్తుడు కూరపాటి వెంకట జోగయ్య కుమార్తె కూరపాటి సాయి లక్ష్మీ ప్రసన్న కొడుకు బీద పరిస్థితుల్లో ఉండి ఇంజనీరింగ్ విద్య నిమిత్తం ఇబ్బంది పడుతున్న తరుణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్ వారి ఆధ్వర్యంలో మొగరంపల్లి ప్రదీప్ తండ్రి సత్యనారాయణ ఆర్థిక సహాయం రు. 4000/- లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్థిక సాయం చేసినందుకు వారు మాట్లాడుతూ మా మీద ప్రేమతో మా పిల్లలకు ఆర్థిక సాయంం చేసినందుకు వారికి ధన్యవాదాలు ఇలాంటి కార్యక్రమం పలువురికి ఆర్థిక సాయంం చేయడ మంచిది వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులుచరగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు, కోశాధికారి కాజా కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, గొండేల శబరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనులకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన ఎస్పి వినీత్ జి బృందం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా పాలన.: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామమైన చెరువు సింగారం ఈరోజు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది ఈ మెడికల్ క్యాంపు పాల్వంచ డిఎస్పీ సత్యనారాయణ, పాల్వంచ సీఐ నాగరాజు, బూర్గంపాడు ,ఎస్ఐ సంతోష్, ఆధ్వర్యంలో మొరంపల్లి పి హెచ్ సి డాక్టర్ స్పందన మరియు వారి బృందం చెరువు సింగారం లోని సుమారు 200 మంది ఆదివాసి గిరిజనులకు ఉచిత వైద్యం అందించి వారికి కావలసిన మందులను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పాల్వంచ సిఐ.నాగరాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉంటూ వైద్యానికి ఇబ్బంది పడుతూ ఉంటారని మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిగారి మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని చెరువు సింగారం ఆదివాసి గిరిజన లందరూ హాజరై ఈ ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషం అన్నారు అదేవిధంగా మీకు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని విద్య వైద్యం నీటి సరఫరా అన్ని రంగాల్లో మీకు సహాయం చేయడానికి భద్రాద్రి పోలీస్ ముందు ఉంటుందని హామీ ఇచ్చినారు అదేవిధంగా యువత చెడు మార్గంలో నడవదని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్టయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచన ఇచ్చినారు. ఈ సందర్భంగా చెరువు సింగారం ఆదివాసీ గిరిజనలందరూ ఇంత మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినటువంటి జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# హారర్ స్టోరీలో మాస్ హీరో?



టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి మాస్ హీరోగా గుర్తింపు అందుకున్న వారిలో గోపీచంద్ ఒకరు. అతను మొదట్లో విలన్ గా ట్రై చేసి ఆ తర్వాత హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న విషయం తెలిసిందే. టి కృష్ణ గారి వారసుడిగా అతను సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టి మొదటి సినిమాతో ఊహించని విధంగా డిజాస్టర్ ఎదుర్కొన్నాడు. హీరోగా వర్కౌట్ కాకపోవడంతో ఆ తర్వాత జయం సినిమాతో విలన్ గా ఎంట్రీ ఇచ్చి వర్షం నిజం సినిమాలతో కూడా మంచి నటుడిగా గుర్తింపు అందుకున్నాడు. తర్వాత యజ్ఞం లక్ష్యం రణం శౌర్యం సినిమాలతో అతని మార్కెట్ కూడా ఒక్కసారిగా పెరిగిపోయింది. కానీ ఆ తర్వాత మాత్రం గోపీచంద్ పెద్దగా కెరీర్ రేంజ్ పెరిగే సినిమాలు ఏమీ చేయలేదు. మధ్యలో ఒక సాహసం తప్పిస్తే మిగతా సినిమాలో అసలు వచ్చినట్లు కూడా చాలా మందికి తెలియదు. ఆ విధంగా గోపీచంద్ కెరీర్ డౌన్ కావడానికి అతను ఎంచుకున్న రొటీన్ కమర్షియల్ కథలే. మిగతా మాస్ హీరోలు కూడా ఇప్పుడున్న ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా కథలలో చాలా మార్పులు చేస్తున్నారు. యాక్టింగ్ లో కూడా కొత్తగా కనిపించేందుకు కృషి చేస్తున్నారు. కానీ గోపీచంద్ మాత్రం ఇంకా సిటీ మార్ పక్క కమర్షియల్ అంటూ అదే తరహా కథలతో వెళుతూ ఉండడం అతనికి మైనస్ అయింది. అయితే ఇప్పుడు శ్రీవాస్ దర్శకత్వంలో కూడా దాదాపు అదే తరహాలో ఒక కమర్షియల్ సినిమాతో రాబోతున్నాడు. అయితే ఒక కొత్త దర్శకుడితో ఎప్పటి నుంచో ట్రావెల్ అవుతున్న గోపీచంద్ అతను చెప్పిన హారర్ కథ ఒకటి బాగా నచ్చిందట. చిన్న బడ్జెట్ లోనే ఆ సినిమా చేయాలనుకుంటున్నారట. థ్రిల్లింగ్ అంశాలు కూడా సినిమాలో హైలెట్ కాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ తరహా కంటెంట్తో వస్తే ప్రేక్షకుల్లో కొంత డిఫరెంట్ గా ఆకట్టుకోవచ్చు అని గోపి ఆలోచిస్తున్నాడు. అయితే ఇంతవరకు గోపీచంద్ ఈ తరహా కంటెంట్ తో వచ్చింది లేదు. కానీ ఏదో ఒకటి కొత్తగా ఫీల్ అయ్యే అంశాలతోనే ప్రేక్షకులు ఆకట్టుకోవాలని అతని సన్నిహితులు కూడా సలహాలు ఇస్తున్నారట. అందుకే ఆ కొత్త దర్శకుడు చెప్పిన పాయింట్ తోనే హారర్ కథను తెరపైకి తీసుకువచ్చే విధంగా చర్చలు జరుపుతున్నారట. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలి అంటే అఫిషియల్ గా క్లారిటీ వచ్చే వరకు ఆగాల్సిందే.

## అరవింద్ సాబ్ స్ట్రాటజీతో కాంతార రిలీజ్!




కేజీఎఫ్ బ్యానర్ నిర్మించిన కాంతార కన్నడలో సంచలన హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 30న రిలీజ్ అయిన సినిమా స్టిల్ వసూళ్లతో దూసుకుపోతుంది. మెట్రోపాలిటన్ సిటీస్ లో కన్నడ వెర్షన్ టిక్కెట్ల కోసం జనం క్యూ కట్టిన తీరు చూస్తుంటే ఆశ్చర్యం తప్పదు. 16 కోట్లతో తెరకెక్కిన సినిమా 60 కోట్ల వసూళ్లని సునాయాసంగా సాధించింది. పాన్ ఇండియన్ చిత్రంగా కేజీఎఫ్ బ్యానర్ రిలీజ్ చేస్తే అదే స్థాయిలో సక్సెస్ అందుకునేది. కానీ ఈసారి సదరు బ్యానర్ స్థానికంగానే సినిమాని పరిమితం చేసింది. ఇతర భాషల్లో వేర్వేరు సంస్థలకు అనువాద హక్కులు కల్పించడంతో తెలుగు వెర్షన్ రైట్స్ గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ దక్కించుకున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్..ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. కన్నడ వెర్షన్ రెస్పాన్స్ చూసి అరవింద్ ఈ చిత్రాన్ని వీలైనం త్వరగా తెలుగు ప్రేక్షకుల ముందకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే శనివారం కాంతార రిలీజ్ చేయడానికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసారు. ప్రస్తుతం ఏపీ-తెలంగాణలో గాడ్ పాదర్ హవా నడుస్తోంది. ఈ వారం రోజులు గాడ్ ఫాదర్ దే అప్పర్ హ్యాండ్. ఆ రకంగా మెగా క్లాష్ ఎక్కడా కనిపించదు. ఇక నాగార్జున నటించని ది ఘోస్ట్...యువ నటుడు బెల్లంకొండ గణేష్ నటించిన స్వాతిముత్యం సినిమాలు యావరేజ్ గా ఆడుతున్నాయి. అయితే కాంతార రిలీజ్ సమయానికి ఈ రెండు సినిమాలు ఆడుతోన్న థియేటర్లు కొంత వరకూ క్లియర్ చేసే అవకాశం ఉంది. పైగా అరవింద్ కి సొంత థియేటర్ వ్యవస్థ ఉంది కాబట్టి కాంతర భారీ స్పాన్ లో నే రిలీజ్ అవుతుంది. వాటితో పాటు..ఖాళీ అయ్యే థియేటర్లను కాంతార ఆక్యుపై చేసే ఛాన్స్ ఉంది. కాంతార ని ఇప్పట్లో రిలీజ్ చేయాలా? లేదా? అని కొన్ని రకాల సందేహాలు వెంటాడినప్పటికీ కన్నడ వెర్షన్ టాక్ నేపథ్యంలో వీలైనంత త్వరగా రిలీజ్ చేస్తే మంచి ఫలితాలు చూడొచ్చని అరవింద్ పక్కా ప్లానింగ్ తో రింగులోకి దిగుతున్నట్లు తెలుస్తోంది. మరి తెలుగు వెర్షన్ కాంతార ఎలాంటి సంచలనాలు నమోదు చేస్తుందో చూడాలి.

## స్టార్ డైరెక్టర్ ఫ్యాన్స్ దిల్ మాంగే మోర్ అంటున్నారా?




స్టార్ డైరెక్టర్స్ చాలా మంది తమిళంలో నటులుగా మారి రాణిస్తున్న విషయం తెలిసిందే. కె. భాగ్యరాజా హీరోగా దర్శకుడిగా రెండు రకాలుగా తనదైన ముద్ర వేశారు. ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా వరుస సినిమాలు చేస్తున్నారు. ఆయన తరహాలోనే కొంత మంది దర్శకులు కూడా కీలక పాత్రలు చేస్తూ క్యారెక్టర్ ఆర్టిస్ట్ లుగా విలన్ లుగా రాణిస్తున్నారు. కె. బాగ్యరాజా సముద్రఖని గౌతమ్ మీనన్ వంటి దర్శకులు నటులుగా రాణిస్తూనే అప్పుడప్పుడు డైరెక్షన్ చేస్తూ వస్తున్నారు. వీళ్ల తరహాలోనే టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొత్తదారి పట్టేస్తున్నాడా? అంటే అవునే సమాధానం వినిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కొన్నేళ్ల క్రితం గౌతమ్ మీనన్ రూపొందించిన ఏమాయ చేశావే సినిమాతో అతిథి పాత్రలో నటించాడు. నాగచైతన్య అసిస్టెంట్ డైరెక్టర్ గా నటిస్తే తనకి డైరెక్టర్ గా పూరి కనిపించడం తెలిసిందే. ఆ తరువాత పోడ్ కాస్ట్ ఆడియో పూరి మ్యూజింగ్స్ తో యూట్యూబ్ లో పూరి వైరల్ గా మారిన విషయం తెలిసిందే. చాలా గ్యాప్ తరువాత పూరి .. మెగాస్టార్ నటించిన గాడ్ ఫాదర్లోని అతిథి పాత్రలో జర్నలిస్ట్ గా నటించిన విషయం తెలిసిందే. దసరా బరిలో భారీ స్థాయిలో రిలీజ్ అయిన ఈ మూవీ సూపర్ హిట్ టాక్ ని తెచ్చుకోగా పూరి చేసిన క్యారెక్టర్ కూడా బంపర్ హిట్ అనిపించుకుంది. ఈ మూవీలో జర్నలిస్ట్ గోవర్ధన్ గా నటించడానికి ముందు మొహమాటపడిన పూరి తరువాత ఆ పాత్రలో నటించి ఆకట్టుకున్నాడు.

## త్రివిక్రమ్ ఫస్ట్ పాన్ ఇండియా ఆ హీరోతోనే!



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్రస్తుతం మహేష్ బాబుతో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. మహేష్ బాబు 28వ ప్రాజెక్టుగా తెరపైకి రాబోతున్న ఆ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఇదివరకే వీరి కలయికలో వచ్చిన అతడు ఖలేజా రెండు సినిమాల కూడా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో అయితే కలెక్షన్స్ అందుకోలేదు కానీ మహేష్ బాబును మాత్రం ఆ సినిమాలలో త్రివిక్రమ్ చాలా కొత్తగా ప్రజెంట్ చేశాడు. ఇక ఇప్పుడు మాత్రం పక్క ఊర మాస్ క్యారెక్టర్ లో చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల ఫస్ట్ షెడ్యూల్ మొదలుపెట్టిన వారం రోజుల్లోనే ఫినిష్ చేశారు. ఇక ఈ వారంలో మరొక కీలక షెడ్యూల్ను మొదలు పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. వీలైనంత తొందరగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేయాలని కూడా త్రివిక్రమ్ అనుకుంటున్నాడు. అయితే ఒకవైపు మహేష్ బాబుతో షూటింగ్ చేస్తూనే మరొకవైపు త్రివిక్రమ్ తన తదుపరి ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలను కూడా కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. మహేష్ బాబు తర్వాత త్రివిక్రమ్ అల్లు అర్జున్ తోనే సినిమా చేయబోతున్నట్లు ఇదివరకే చాలాసార్లు ఇండస్ట్రీలో కొన్ని కథనాలు వినబడ్డాయి. ఇక ఇప్పుడు కూడా మరొక టాక్ వినిపిస్తోంది. దాదాపు అల్లు అర్జున్ ఫైనల్ కథను వినిపించినట్లుగా తెలుస్తోంది. బన్నీకే కథ నచ్చడంతో తప్పకుండా పాన్ ఇండియా రేంజ్ లోనే సినిమా చేయాలి అని ఆలోచనతో ఉన్నాడట. ఒక విధంగా పుష్ప సినిమా తర్వాత బన్నీ ఆలోచన మొత్తం కూడా పాన్ ఇండియా కథల పైనే ఉన్నాయి. అందుకే అంతకుముందే కొన్ని సినిమాలను ఓకే చేసినప్పటికీ కూడా వాటిని హోల్డ్ లో పెట్టాడు. ఇక త్రివిక్రమ్ తో కూడా ఫ్యాన్ ఇండియా రేంజ్ లోనే సినిమా చేయాలి అని అనుకుంటున్నాడు. కానీ ఇప్పటివరకు త్రివిక్రమ్ మాత్రం ఆ రూట్లో ఆలోచించలేదు. ఒక విధంగా బన్నీతో మంచి ర్యాపో ఉంది కాబట్టి త్రివిక్రమ్ కు పర్ఫెక్ట్ ఫ్యాన్ ఇండియా హీరో అని చెప్పవచ్చు. అన్ని అనుకున్నట్లు జరిగితే బన్నీ త్రివిక్రమ్ ప్రాజెక్ట్ వచ్చే ఏడాది సమ్మర్ అనంతరం మొదలు కావచ్చు.

## 'గజిని' సీక్వెల్ బన్నితో అన్నారు కదా?



తమిళ స్టార్ హీరో సూర్య - అసిన్ నాయకానాయికలుగా నటించిన గజిని కల్ట్ జానర్ లో తెరకెక్కి బ్లాక్ బస్టర్ హిట్ గా రికార్డులకెక్కిన సంగతి తెలిసిందే. ఈ సినిమా సూర్యకి తెలుగులో మంచి మార్కెట్ ని తెచ్చిపెట్టింది. తాజా సమాచారం మేరకు... ఈ చిత్ర దర్శకుడు ఏఆర్ మురుగదాస్ సూర్య ప్రధాన పాత్రలో గజినికి సీక్వెల్ తీయడానికి ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. దర్శకుడు ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నాడని సమాచారం. సూర్యతో మురుగదాస్ మూడవసారి కలిసి పని చేసే అవకాశం కోసం వేచి చూస్తున్నాడు. ఏఆర్ మురుగదాస్ ఇటీవల రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన దర్బార్ కి దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. గజిని సీక్వెల్ గురించి చాలా కాలంగా పుకార్లు షికార్ చేస్తున్నాయి. నిజానికి అల్లు అర్జున్ పుష్ప చిత్రీకరణను పూర్తి చేసిన తర్వాత ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో నటించేందుకు సిద్ధమవుతున్నారని గత ఏడాది మార్చిలో కథనాలొచ్చాయి. ఓవైపు కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్.. కొరటాల శివతోనూ అతడు సినిమాలకు ప్లాన్ చేస్తుండగా మురుగదాస్ తోను మంతనాలు సాగించాడని గుసగుసలు వినిపించాయి. జాతీయ ఉత్తమ దర్శకుడిగా సంచలనాలు సృష్టించిన మురుగదాస్ తో సినిమా అంటే పెద్ద స్థాయిలో అంచనాలుంటాయి. పైగా ఇది పాన్ ఇండియా అప్పీల్ తో ఉంటుంది. అందుకే దీనిపై అభిమానుల్లో ఆసక్తి కలిగింది. ఈ జోడీ ఎలాంటి కాన్సెప్ట్ తో పని చేస్తారు? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. అంతకుముందే అల్లు అరవింద్ గజిని 2 టైటిల్ ని ఫిలించాంబర్ లో రిజిస్టర్ చేయించారని బన్ని-మురుగదాస్ కాంబినేషన్ లో ఇది తెరకెక్కుతుందని ప్రచారమైంది. ఇక మురుగదాస్ కూడా బన్నీ కోసం స్క్రిప్టును వందశాతం సిద్ధం చేస్తున్నారని గుసగుసలు వినిపించాయి. రజనీకాంత్ దర్బార్ తర్వాత మురుగదాస్ కి ఎందుకింత గ్యాప్ అంటే...బన్నీతో గజిని సీక్వెల్ కోసమేనని భావించారు. గజినీ చిత్రంలో సూర్య నటించగా సంచలనాలు సృష్టించింది. హిందీలో అమీర్ ఖాన్ కథానాయకుడిగా మురుగదాస్ గజినీ చిత్రాన్ని రీమేక్ చేయగా అక్కడ ఇండస్ట్రీ హిట్ అయింది. ఇప్పుడు బన్నీతో సీక్వెల్ మరో లెవల్లో ఉంటుందని అభిమానులు ఆశించారు.

## ఏజెంట్ ను కన్ఫ్యూజ్ చేయడమెందుకు?



ఏడాది అక్కినేనీ హీరోలకు అంతగా కలిసి రాలేదు అని చెప్పాలి. బంగార్రాజు సినిమాతో నాగార్జున నాగచైతన్య డీసెంట్ సక్సెస్ అందుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో మాత్రం ఆ సినిమా మార్కెట్ ను పెంచేంత రేంజ్ లో అయితే సక్సెస్ కాలేదు. ఇక ఆ తర్వాత నాగచైతన్య అతి దారుణమైన డిజాస్టర్ ఎదుర్కొన్నాడు. విక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన థాంక్యూ సినిమా ఎలాంటి రిజల్ట్ అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక నాగార్జున రీసెంట్ గా ది ఘోస్ట్ సినిమాతో మరో దారుణమైన ఫలితాన్ని ఎదుర్కొన్నాడు. ఇక ఈ రెండు సినిమాల తర్వాత నాగార్జున అభిమానులు ఎక్కువగా ఏజెంట్ సినిమా పైనే నమ్మకం పెట్టుకున్నారు. ఈ సినిమా సెట్స్ పైకి వచ్చి చాలా కాలం అయినప్పటికీ ఇంకా విడుదల విషయంలో కన్ఫ్యూజన్ అయితే క్లారిటీ రావడం లేదు. ఒక విధంగా నాగర్జున ఈ సినిమా విషయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు అనవసరంగా సినిమాను పాడు చేస్తున్నాయని టాక్ కూడా వస్తోంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989